# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 2 సంచిక : 33 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఒంగోలు బుధవారం 7 అక్టోబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :2 ISSUE :33 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : ONGOLE WED 7 OCTOBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Ongole,Visakhapatnam,Kakinada,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


# ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం వద్దు..

## రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు



- నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు పూర్తి చేయాలని లక్ష్యం
- గత నెలలో రూ.1,345 కోట్ల పనులు జరిగాయని అధికారులు వెల్లడి
- ఔటర్ రింగ్ రోడ్డుపై దృష్టి సారించాలని అధికారులకు ఆదేశం
- ప్రస్తుతం 41 వేల మంది కార్మికులతో కొనసాగుతున్న పనులు

**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా

ఆరా తీశారు.రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.



## టీడీపీ అంతర్గత వివాదాలపై పల్లా శ్రీనివాసరావు దృష్టి..

### నేతలకు కీలక సూచనలు

- తిరువూరు టీడీపీ వివాదంపై రంగంలోకి దిగిన పల్లా శ్రీనివాసరావు
- ఎమ్మెల్యే కొలికపూడి, బాలకోటయ్యలకు కీలక సూచనలు
- దెందులూరు టోల్‌ప్లాజా ఘటనపైనా విచారణ
- చింతమనేని నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న శ్రీనివాసరావు
- క్రమశిక్షణ పాటించాలని నేతలకు స్పష్టం

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీలో నెలకొన్న అంతర్గత విభేదాల పరిష్కారంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. తిరువూరు నియోజకవర్గంతో పాటు దెందులూరు ఎమ్మెల్యేకు సంబంధించిన వివాదాలపై ఆయన లోతుగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో సంబంధిత నేతలను పార్టీ కేంద్ర కార్యాలయానికి పిలిపించి, వారి నుంచి వివరణ కోరారు.ముందుగా,

- మిగతా 2లో

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా.. సుప్రీంకోర్టులో గెలుస్తాం

- ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు
- బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న
- బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుక బడిన తరగతుల కు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేం దుకు సుప్రీం కోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును

- మిగతా 2లో

## 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

- స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
- రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
- మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందికి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం

- మిగతా 2లో





## వాయు సేన కొత్త అధిపతిగా.. ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్

పెన్ పవర్ డెస్క్:భారత వాయుసేన 29వ నూతన అధిపతిగా ఎయిర్ మా ర్షల్ ఆశుతోష్ దీక్షిత్ నియమితుల య్యారు. ప్రస్తుతం వాయుసేన వైస్ చీఫ్‌గా సేవలందిస్తున్న ఆయన, అక్టోబర్ 31 నుంచి

వివరాలు 2లో..




## 5 అసెంబ్లీ,1 లోక్‌సభకు బైపోల్స్..

### అక్టోబర్ 9న ఎన్నికల ఫలితాలు

పెన్ పవర్ డెస్క్:తమిళనాడు, పశ్చిమ బెంగాల్, అస్సాం ,కేంద్రపా లిత ప్రాం తం పుదుచ్చేరిలో ఐదు అసెంబ్లీ స్థానాల కు, ఒక లోక్‌సభ నియోజకవర్గానికి మంగళవారం ఉప ఎన్నికలు జరిగాయి. పోలింగ్ జరిగిన నియోజకవర్గాలలో తమిళనాడులోని

వివరాలు 2లో..



## ఒక్క మిల్లీమీటర్ మా భూభాగంలోకి వచ్చినా తీవ్ర పరిణామాలు తప్పవు

### దక్షిణ కొరియాకు ఉత్తర కొరియా హెచ్చరిక

వివరాలు 2లో..

## ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత

### పోలీసుల అదుపులో రాహుల్ గాంధీ, ప్రియాంక..

- సీఈసీ రాజీనామా కోరుతూ ఢిల్లీలో విపక్షాల భారీ నిరసన
- పార్లమెంట్ నుంచి ఈసీ కార్యాలయానికి ఇండియా కూటమి ర్యాలీ
- బారికేడ్లు ఎక్కి నిరసన తెలిపిన రాహుల్ గాంధీ
- రాహుల్, ప్రియాంక, అఖిలేశ్ సహా పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఆకాశవాణి భవన్‌లో బైఠాయించి కొనసాగుతున్న ఆందోళన



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీ మంగళవారం విపక్షాల ఆందోళనతో దద్దరిల్లింది. ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో తీవ్ర అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి చేపట్టిన నిరసన కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతకు, హైడ్రామాకు దారితీసింది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు పలువురు ఎంపీలను

- మిగతా 2లో




## చిన్న పరిశ్రమలకు రూ.10వేల కోట్లు పెట్టుబడులు..

### రవాణా రంగానికి మాస్టర్ ప్లాన్: కేంద్ర కేబినెట్

**ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేంద్ర మంత్రివర్గం దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా 2 కీలక చారిత్రాత్మక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధికి రూ.10వేల కోట్ల కేటాయింపుతో పాటు.. రవాణా అండ్ లాజిస్టిక్స్ రంగాన్ని సమన్వయం చేయడానికి 'ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ' ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.**

పెన్ పవర్ డెస్క్: దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో వృద్ధి దశలో ఉన్న కంపెనీలకు ఈ 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్' ద్వారా ప్రత్యక్ష ఈక్విటీ పెట్టుబడులు అందనున్నాయి. ఇప్పటివరకు మార్కెట్లో ఉన్న మెజారిటీ ఫండ్స్ అన్నీ కేవలం ప్రారంభ దశలో ఉన్న మైక్రో పరిశ్రమలకే పరిమితం కావడం వల్ల గ్రోత్-స్టేజ్ క్యాపిటల్ కొరత తీవ్రంగా ఉంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకే ప్రభుత్వం రూ. 10వేల కోట్లతో ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తోందని కేంద్రం వెల్లడించింది.

- మిగతా 2లో

## పాక్ గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ ఇంటెలిజెన్స్.. ఇద్దరి అరెస్ట్

- ఆపరేషన్ ఫైర్‌వాల్-2026తో పాక్ గూఢచర్య ముఠా గుట్టురట్టు
- విశాఖ నేవీ స్థావరాల సమాచారమే లక్ష్యంగా కుట్ర
- 13 మంది నేవీ సిబ్బంది సహా 18 మందిపై నిఘా
- విశాఖ, కోయంబత్తూర్‌లలో ఇద్దరిని అరెస్ట్ చేసిన అధికారులు
- డబ్బు కోసం రహస్య సమాచారం చేరవేసినట్లు ఆరోపణలు

- మిగతా 2లో





## హార్ముజ్ లో వాణిజ్య నౌకపై క్షిపణి దాడి..

### 11 మంది భారతీయ నావికులకు గాయాలు

పెన్ పవర్ డెస్క్:హార్ముజ్ జలసంధి సమీపంలోని ఒమన్ తీరంలో పనామా జెండాతో ప్రయాణిస్తున్న ఎంటీ ఆన్ పీస్ వాణిజ్య నౌకపై క్షిపణి దాడి జరిగింది. ఈ ఘటనలో నౌకలో ఉన్న

- మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్ల భయంతోనే వైసీపీ కోర్టులకు వెళుతోంది

- బీసీల సంక్షేమంపై వైసీపీకి చిత్తశుద్ధి లేదన్న మండిపల్లి
- 34 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామన్న మంత్రి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిదే విజయమని ధీమా



పెన్ పవర్ డెస్క్:స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందనే భయంతోనే వైసీపీ కోర్టులను ఆశ్రయిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి

- మిగతా 2లో




# తప్పుకుంటే గౌరవం

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయడమే మంచిదా ? అయన కొనసాగడం వల్ల భవిష్యత్తులో భారత ఎన్నికల వ్యవస్థలో ఏం జరిగినా అందులో తప్పులేకపోయినా ఆయనపైనే విపక్షాలు పడే అవకాశముందని అంటున్నారు. జ్ఞానేశ్ కుమార్ స్వచ్ఛందంగా రాజీనామా చేసి బయటకు వెళ్లడమే మంచిదన్న సూచనలు వినపడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక ఎన్నికల కమిషనర్ మీద ఇలాంటి ఆరోపణలు రావడం బహుశ ఇదే తొలిసారి. అయితే జ్ఞానేశ్ కుమార్ కొనసాగుతూ రానున్న కాలంలో జరిగే ఏ ఎన్నికల్లోనైనా గెలుపోటములకు ఆయనను బాధ్యులుగా చేయడం గ్యారంటీ. అందుకే స్వచ్ఛందంగా తప్పుకోవడం మంచిదని చెబుతున్నారు. జ్ఞానేశ్ కుమార్ వైఖరిపై ప్రతిపక్ష పార్టీలు, ప్రజాస్వామ్య రక్షణ వేదికలు మరియు కొందరు మాజీ పౌర సర్వీసుల అధికారులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

**నమ్మకం .. విశ్వసనీయత...**

ఎన్నికల సంఘంపై ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత తగ్గుతుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఇతర ఎన్నికల కమిషనర్లను సంప్రదించకుండా జ్ఞానేశ్ కుమార్ దాదాపు 14 సార్లు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని అంతర్గత విభేదాలు బయటపడ్డాయి. దీనివల్ల ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదనే భావన ప్రజల్లో పెరిగి, భవిష్యత్ ఎన్నికల ఫలితాలపై ప్రజలకు నమ్మకం తగ్గే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా చేపట్టిన 'ఆ×=' ప్రక్రియలో భాగంగా దాదాపు 13 కోట్ల మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, ఇది ఒక వర్గానికి లేదా ప్రతిపక్షాలకు నష్టం చేకూర్చేలా ఉందనే ఆరోపణలు ఉన్నాయి.

**ఫామ్-6 మార్పులతో ...**

కొత్తగా ఓటు నమోదు చేసుకునే ఫామ్-6 లో సుప్రీంకోర్టు అనుమతి లేకుండానే మార్పులు చేశారనే విమర్శలను ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయి. రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో లక్షలాది మంది అర్హులైన పౌరులు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని విపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. ఎన్నికల సంఘంలోని మిగిలిన ఇద్దరు కమిషనర్లు ఓటర్ల డేటాబేస్ భద్రత, కేంద్రీకరణపై లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు నివేదికలు వచ్చాయి.ముగ్గురు సభ్యుల కమిషన్‌లో సయోధ్య లేకపోతే, భవిష్యత్తులో కీలకమైన ఎన్నికల నిర్వహణ సమయాల్లో త్వరితగతిన, పారదర్శకంగా నిర్ణయాలు తీసుకోవడం కష్టమవుతుంది. భారత ప్రధాన న్యాయమూర్తి ని సెలక్షన్ కమిటీ నుంచి తొలగించి, కేంద్ర ప్రభుత్వ మంత్రిని చేర్చుతూ తీసుకువచ్చిన 2023 కొత్త చట్టం ప్రకారం నియమితులైన మొదటి ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్. కేంద్ర ప్రభుత్వ అనుకూల అధికారిగా ఈయనపై ముద్ర పడటం వల్ల, భవిష్యత్తులో ఈసీ తీసుకునే ఏ నిర్ణయాన్నైనా ప్రతిపక్షాలు అంగీకరించే పరిస్థితి ఉండదు. నిరంతరం రాజకీయ ఘర్షణలు... నిరసనలు కొనసాగుతూనే ఉంటాయి.

**పాత కేసులు తెరపైకి రావడం...**

కేరళ కేడర్‌కు చెందిన జ్ఞానేశ్ కుమార్‌పై 20 ఏళ్ల నాటి ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు అవినీతి, ఒక ఇంజనీర్ ఆత్మహత్యకు సంబంధించిన పాత కేసుపై కేరళ ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది.ఒక అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి విచారణలు ఎదుర్కోవడం వల్ల పదవికి ఉన్న నైతికత దెబ్బతింటుంది.ప్రస్తుతం ఈ అంశాలన్నింటిపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. ఎన్నికల సంఘం నిర్ణయాలు ఏకగ్రీవంగా లేదా మెజారిటీతో జరగాలని కోర్టు స్పష్టం చేస్తూ, ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది.

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా..
# సుప్రీంకోర్టులో గెలుస్తాం

- మొదటి పేజి తరువాయి

ఆశ్రయించిందని తెలిపారు. ఢిల్లీలో ఈరోజు న్యాయనిపుణులతో అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 34 శాతం కోటాను పునరుద్ధరిస్తే బీసీలకు సుమారు 16,800 పదవులు దక్కుతాయని... ఇది రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాలు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా సమస్యను జఠిలం చేయకుండా పరిష్కారం కోసం చూస్తోందని వివరించారు.మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించిందని నిలదీశారు. దీనివల్ల వేలాది మంది బీసీ నేతలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో టీడీపీనే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిందని, ఆ తర్వాత చంద్రబాబు హయాంలో దాన్ని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు.

# 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

- మొదటి పేజి తరువాయి

సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు. చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు.ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.
2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.

# పాక్ గూఢచర్య నెట్‌వర్క్‌ను ఛేదించిన ఏపీ ఇంటెలిజెన్స్.. ఇద్దరి అరెస్ట్

భారత నావికాదళానికి చెందిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్న పాకిస్థాన్ గూఢచర్య నెట్‌వర్క్‌ను ఆంధ్రప్రదేశ్ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం ఛేదించింది. "ఆపరేషన్ ఫైర్‌వాల్-2026" పేరుతో చేపట్టిన ఈ భారీ ఆపరేషన్‌లో భాగంగా దేశవ్యాప్తంగా దాడులు నిర్వహించి ఇద్దరిని అరెస్ట్ చేశారు. ముఖ్యంగా విశాఖపట్నంలోని కీలక రక్షణ స్థావరాల సమాచారాన్ని శత్రు దేశానికి చేరవేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.
ఈ కేసులో మొత్తం 18 మంది అనుమానితులపై నిఘా పెట్టినట్లు కౌంటర్ ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. వీరిలో 13 మంది నేవీ సిబ్బంది కూడా ఉండటం సంచలనం సృష్టిస్తోంది. 12 ప్రత్యేక బృందాలు ఏకకాలంలో కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక సహా 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సోదాలు జరిపాయి. నిందితులు పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో ఎన్‌క్రిప్టెడ్ కమ్యూనికేషన్ చానెళ్ల ద్వారా సంప్రదింపులు జరిపినట్లు ఆధారాలు సేకరించారు. వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలను విశ్లేషిస్తున్నారు.
అరెస్టయిన వారిలో విశాఖపట్నానికి చెందిన కాంట్రాక్టు డ్రైవర్ అన్నం సాయి వరప్రసాద్ ఒకరు. ఇతను నేవీ, ఇతర రక్షణ స్థావరాలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని డబ్బు కోసం పాక్ ఏజెంట్‌కు
చేరవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. అతనికి అక్టోబర్ 14 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించగా, ప్రస్తుతం విశాఖ జిల్లా జైలులో ఉన్నాడు.
రెండో నిందితుడు కోయంబత్తూర్‌కు చెందిన నేవీ ఉద్యోగి ప్రదీప్ ముఖర్జీ. పాకిస్థాన్ ఏజెంట్‌కు సంబంధించిన వాట్సాప్ ఖాతాను యాక్టివేట్ చేయడానికి అవసరమైన ఓటీపీని ఇతను షేర్ చేసినట్లు గుర్తించారు. ట్రాన్సిట్ వారెంట్‌పై అతన్ని విజయవాడకు తరలించారు. ఇతనికి కూడా అక్టోబర్ 14 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించగా, విజయవాడ జిల్లా జైలులో ఉంచారు. జాతీయ భద్రతకు సంబంధించిన అంశం కావడంతో ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించేందుకు అధికారులు నిరాకరిస్తున్నారు. మిగిలిన అనుమానితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ఒక్క మిల్లీమీటర్ మా భూభాగంలోకి వచ్చినా తీవ్ర పరిణామాలు తప్పవు

ఇరు కొరియాల మధ్య మరోసారి తీవ్ర ఉద్రిక్తతలు రాజుకున్నాయి. తమ భూభాగంలోకి ఒక్క మిల్లీమీటర్ అడుగుపెట్టినా తక్షణమే, అత్యంత శక్తిమంతంగా ప్రతిఘటిస్తామని ఉత్తర కొరియా మంగళవారం దక్షిణ కొరియాను తీవ్రంగా హెచ్చరించింది. సరిహద్దులో ఇటీవల జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడు ఘటనపై దక్షిణ కొరియా తీసుకుంటున్న చర్యల నేపథ్యంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.సెప్టెంబర్ 21న ఇరు దేశాల సరిహద్దులోని సైనిక రహిత ప్రాంతం (ఐఫ్గీ) దక్షిణ భాగంలో జరిగిన ల్యాండ్‌మైన్ పేలుడులో ఇద్దరు దక్షిణ కొరియా సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ పేలుళ్లకు ఉత్తర కొరియానే కారణమని, వారు ఉద్దేశపూర్వకంగానే మైన్‌లను అమర్చారని దక్షిణ కొరియా సైన్యం దర్యాప్తులో పేర్కొంది. దీనికి ప్రతిస్పందనగా, ఐక్యరాజ్యసమితి కమాండ్ (ఖచీజ) సహకారంతో దక్షిణ కొరియా ఆ ప్రాంతంలో మైన్‌లను తొలగించే ఆపరేషన్‌ను చేపట్టింది. దీన్ని ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాత్మక చర్యగా దక్షిణ కొరియా రక్షణ మంత్రి కాంగ్ షిన్-చుల్ అభివర్ణించారు.
ఈ పరిణామాలపై ఉత్తర కొరియా విదేశాంగ శాఖ తీవ్రంగా స్పందించింది. ల్యాండ్‌మైన్ పేలుడుతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆ మేరకు ఆరోపణలను పూర్తిగా ఖండించింది. దక్షిణ కొరియా ఉద్దేశపూర్వకంగా కట్టుకథ అల్లి, తమపై నిందలు వేస్తోందని, అంతర్జాతీయంగా తమ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. "ఒకవేళ దక్షిణ కొరియా సైనికులు సరిహద్దు రేఖను దాటి మా భూభాగంలోకి ప్రవేశిస్తే, మా సరిహద్దు దళాలు తక్షణమే శక్తిమంతమైన ప్రతిచర్య తీసుకుంటాయి" అని ఆ ప్రకటనలో హెచ్చరించింది.ఈ వివాదానికి ప్రధాన కారణం సరిహద్దు రేఖ (వీఖా)పై స్పష్టత లేకపోవడమేనని వాదనలు వినిపిస్తున్నాయి. 1953 యుద్ధ విరమణ ఒప్పందం సమయంలో ఏర్పాటు చేసిన 1,292 సరిహద్దు గుర్తింపు చిహ్నాలలో చాలా వరకు కాలక్రమేణా దెబ్బతినడంతో, ప్రస్తుతం కేవలం 200 మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో సరిహద్దు రేఖపై నెలకొన్న అనిశ్చితిని పరిష్కరించడానికి చర్చలు జరపాలని దక్షిణ కొరియా ప్రతిపాదించినప్పటికీ, అందుకు తాము సిద్ధంగా లేమని ఉత్తర కొరియా స్పష్టం చేసింది. తమ సార్వభౌమాధికారానికి సంబంధించిన విషయాల్లో చర్చలకు తావులేదని, బల ప్రయోగంతోనే తమ భూభాగాన్ని కాపాడుకుంటామని తేల్చి చెప్పింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం కొనసాగుతోంది.

# ఢిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద ఉద్రిక్తత

- మొదటి పేజి తరువాయి

పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం 'నిర్వాచన్ సదన్' వైపు నిరసన ర్యాలీగా బయలుదేరారు. అయితే, ఆకాశవాణి భవన్ సమీపంలో పోలీసులు భారీ బారికేడ్లు ఏర్పాటు చేసి వారిని మార్గమధ్యంలోనే అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నేతలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో రాహుల్ గాంధీ బారికేడ్లు ఎక్కి, చేతిలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ తన నిరసనను తీవ్రతరం చేశారు. అనంతరం ఇతర నేతలతో కలిసి రోడ్డుపైనే బైఠాయించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఢిల్లీ పోలీసులు రంగప్రవేశం చేసి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, టీఎంసీ, శివసేన (యూబీటీ) సహా పలువురు విపక్ష ఎంపీలను అదుపులోకి తీసుకుని బస్సుల్లోకి ఎక్కించారు. ఓటర్ల జాబితాల సవరణలో పారదర్శకత లోపించిందని, అవకతవకలు జరుగుతున్నాయని విపక్షాలు గత కొద్ది వారాలుగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్నాయి. ఈసీలో అంతర్గత విభేదాలు ఉన్నాయని కూడా వార్తలు వచ్చాయి. దీనిపై రాహుల్ సోషల్ మీడియాలోనూ స్పందించారు. "జ్ఞానేశ్, ఇక ముగిసింది. రాజీనామా చేయాల్సిన సమయం వచ్చింది" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## చిన్న పరిశ్రమలకు రూ.10వేల కోట్లు పెట్టుబడులు..

- మొదటి పేజి తరువాయి

ఈ ఫండ్ ద్వారా వచ్చే పెట్టుబడులతో ఎస్ఎంఈలు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడంతో పాటు, ఆధునిక సాంకేతికతను జోడించడం, గ్లోబల్ వాల్యూ చైన్‌లో భాగస్వామ్యం కావడం సులభమవుతుంది. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాల్లోని పారిశ్రామిక క్లస్టర్లలో ఉన్న చిన్న, మధ్యతరహా మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లకు ఈ నిధుల్లో ఎక్కువ భాగం కేటాయించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.
ఇక రవాణా రంగానికి సంబంధించి దేశంలో వివిధ మంత్రిత్వ శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు స్పెషల్ పర్పస్ వెహికల్ రూపంలో ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ లాజిస్టిక్స్ అథారిటీ (ఝూూ) ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రోడ్లు, రైల్వేలు, పోర్టులు, సివిల్ ఏవియేషన్, జలమార్గాలు వంటి అన్ని రవాణా విభాగాలను అనుసంధానిస్తూ ఈ సంస్థ 10 ఏళ్లలో
జాతీయ రవాణా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించనుంది. రూ.500 కోట్లు అంతకంటే ఎక్కువ ఖర్చు అయ్యే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల టెక్నికల్ అప్రైజల్‌తో పాటు, జీఎస్టీ ఈ-వే బిల్లులు, ఫాస్టాగ్, వాహన్ వంటి ఆధునిక డాటా సోర్సెస్ ఆధారంగా 'నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ డాటా రిపాజిటరీ'ని కూడా ఝూూ నిర్మించనుంది. తాజా నిర్ణయాలతో దేశంలో లాజిస్టిక్స్ ఖర్చులు తగ్గి, రవాణా రంగం మరింత వేగవంతమై భారత్ గ్లోబల్ కాంపిటిటివ్‌నెస్‌లో ముందుండేలా కేంద్రం పకడ్బందీ ప్లాన్స్ సిద్ధం చేస్తోంది.

## బీసీ రిజర్వేషన్ల భయంతోనే వైసీపీ కోర్టులకు వెళుతోంది

- మొదటి పేజి తరువాయి

మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రజల్లోకి వెళ్లి పనిచేసే సత్తా వైసీపీకి లేదని, ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా ఆరోపణలు చేయడం, కేసులు వేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. బీసీల సంక్షేమం, వారి రాజకీయ సాధికారతపై వైసీపీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు, రాజ్యాంగ హక్కులకు అనుగుణంగానే తమ కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోందని తెలిపారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి అందాయని, 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం కింద గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని మండిపల్లి వివరించారు. గృహ నిర్మాణం, ఉద్యానవన రంగాల అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీలు పూర్తి సన్నద్ధంగా ఉన్నాయని, ప్రజల మద్దతుతో వార్డు స్థాయి నుంచి మేయర్ పదవి వరకు నిర్ణయాత్మక విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## హార్ముజ్ లో వాణిజ్య నౌకపై క్షిపణి దాడి..

- మొదటి పేజి తరువాయి

11 మంది భారతీయ నావికులు గాయపడ్డారు. ప్రమాద సమయంలో నౌకలో మొత్తం 19 మంది సిబ్బంది ఉండగా, వారిలో 17 మంది భారతీయులు ఉన్నారు. మొత్తం 12 మంది సిబ్బంది గాయపడగా, వారిలో 11 మంది భారతీయ పౌరులు ఉన్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ( మంగళవారం(అక్టోబర్6) ధృవీకరించింది. గాయపడిన సిబ్బందిని ఒమన్ లోని ఖసాబ్ కు తరలించి చికిత్స అందిస్తున్నారని వీఖూా తెలిపింది. గాయపడిన భారతీయ నావికులకు ఒమన్ అధికారులు చేసిన సహాయానికి ధన్యవాదాలు తెలిపింది. హార్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌక పై దాడిని భారత్ ఖండించింది.ఆ ప్రాంతంలో నౌకా రవాణాపై కొనసాగుతున్న దాడుల పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. హార్ముజ్ లో శాంతి నెలకొల్పేందుకు ఇలాంటి దాడులను తక్షణమే నిలిపివేయాలని పిలుపునిచ్చింది. చమురు రవాణాకు ఎంతో కీలకమైన ఈ అంతర్జాతీయ జలమార్గాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని కోరింది.

## వాయు సేన కొత్త అధిపతిగా.. ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్

- మొదటి పేజి తరువాయి

ఈ బాధ్యతలను స్వీకరించనున్నారు. ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అదే రోజున పదవీ విరమణ చేయనున్నారు. ఆశుతోష్ 1986 డిసెంబర్ 6న వాయుసేన ఫైటర్ స్ట్రీమ్‌లో చేరారు. దాదాపు 4 దశాబ్దాల సుదీర్ఘ అనుభవం ఉన్న ఆయనకు 3వేల500 గంటలకు పైగా విమానాలను నడిపిన అనుభవం ఉన్నది. కార్గిల్ యుద్ధ సమయంలో ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్, ఆపరేషన్ సిందూర్ లో ఆయన కీకల పాత్ర పోషించారు. భారతదేశ రక్షణ రంగంలో స్వయంసమృద్ధి (ఆత్మనిర్భరత) సాధనలో భాగంగా స్వదేశీ యుద్ధ విమానం ాజూా తేజస్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో అయనది కీరోల్. దేశానికి ఆయన అందించిన సేవలకు గానూ పీవీఎస్ఎం, ఏవీఎస్ఎం, వీఎం, వీఎస్ఎం వంటి విశిష్ట సేవా పతకాలు లభించాయి.

## టీడీపీ అంతర్గత వివాదాలపై పల్లా శ్రీనివాసరావు దృష్టి..

- మొదటి పేజి తరువాయి

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ బాలకోటయ్య మధ్య తలెత్తిన విభేదాలపై పల్లా శ్రీనివాసరావు ఆరా తీశారు. ఇరువురితో విడివిడిగా సమావేశమై, వారి మధ్య ఉన్న పరస్పర ఆరోపణలు, పార్టీకి అందిన ఫిర్యాదులపై సమగ్రంగా చర్చించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని, అనవసర వివాదాలకు తావు లేకుండా జాగ్రత్త వహించాలని వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌పై వచ్చిన టోల్‌ప్లాజా ఘటన ఆరోపణలపైనా పల్లా శ్రీనివాసరావు విచారణ జరిపారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలను చింతమనేని ప్రభాకర్‌ని అడిగి తెలుసుకున్నారు. టోల్‌ప్లాజా సిబ్బంది, లారీ డ్రైవర్లు అందించిన సమాచారం మేరకు ఈ వివాదంతో చింతమనేనికి ఎటువంటి సంబంధం లేదని ప్రాథమికంగా నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలను పల్లా శ్రీనివాసరావు సేకరించారు.ఈ సందర్భంగా పార్టీ నేతలతో మాట్లాడిన ఆయన, వ్యక్తిగత విమర్శలకు లోనుకాకుండా పార్టీ క్రమశిక్షణను, ఐక్యతను కాపాడాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రయోజనాలే పరమావధిగా పనిచేయాలని స్పష్టం చేశారు.

## 5 అసెంబ్లీ,1 లోక్‌సభకు బైపోల్స్.. అక్టోబర్ 9న ఎన్నికల ఫలితాలు

- మొదటి పేజి తరువాయి

మదు రాంతకం , ధారపురం, పుదుచ్చేరిలోని తట్టన్‌చావడి, పశ్చిమ బెంగాల్‌లోని రేజినగర్ , నందిగ్రామ్, అస్సాంలోని నాగావ్ లోక్‌సభ స్థానం ఉన్నాయి.శుక్రవారం (అక్టోబర్ 9) అన్ని స్థానాలకు ఓట్ల లెక్కింపు జరగనుంది. పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రేజినగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఉప ఎన్నికల పోలింగ్ మంగళవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. ఈ రెండు నియోజకవర్గాల్లో దాదాపు 79 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని అవాంఛనీయ సంఘటనల మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని ఎలక్షన్ అధికారులు తెలిపారు. పూర్వ మేదినీపూర్ జిల్లాలోని నందిగ్రామ్‌లో 79.39 శాతం పోలింగ్ నమోదు కాగా, ముర్షిదాబాద్‌లోని రేజినగర్‌లో సాయంత్రం 5 గంటల వరకు 78.42 శాతం ఓటింగ్ నమోదైంది.మరోవైపు తమిళనాడులోని మదురాంతకంలో 78.86 శాతం, పుదుచ్చేరిలోని తట్టంచవాడిలో 78.83 శాతం ఓటింగ్ నమోదైంది. ధారపురంలో 78.53 శాతం ఓటింగ్ నమోదు కాగా అస్సాంలోని నాగావ్ లోక్‌సభ స్థానంలో 76 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**సువేందు అధికారికి పరీక్ష**

పశ్చిమ బెంగాల్ కు బీజేపీ తొలి సీఎం అయిన సువేందు అధికారి నందిగ్రామ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయింది. దీంతో ఇప్పుడు అందరి దృష్టి నందిగ్రామ్ పైనే ఉంది. ఏప్రిల్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో, అధికారి తన కంచుకోట అయిన నందిగ్రామ్‌ను నిలబెట్టుకుంటూనే, భవానిపూర్‌లో మమతా బెనర్జీని ఓడించారు. ఆ తర్వాత భవానిపూర్‌కు ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించుకోవడంతో, నందిగ్రామ్ స్థానం ఖాళీ అయి ఉప ఎన్నిక అనివార్యమైంది. సువేందు అధికారి పీఏ కుమార్తె హసిరానీ రథ్ ను బీజేపీ బరిలోకి దింపింది.

**విజయ్‌కు తొలి ఎన్నికల పరీక్ష**

మధురాంతకం, ధరాపురం ఉప ఎన్నికలు తమిళనాడు సీఎం విజయ్ కి తొలి ఎన్నికల పరీక్షగా నిలవనున్నాయి. ఏప్రిల్ అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి అధికారంలోకి వచ్చిన తమిళగ వెట్రి కళగం(ుఎఖ) పార్టీకి, సీఎం సి. జోసెఫ్ విజయ్ తొలిసారి బైపోల్స్ ఎదురుకుంటున్నారు. మధురాంతకం ఎమ్మెల్యే మరకతం కుమారవేల్ , ధరాపురం ఎమ్మెల్యే పి. సత్యభామ రాజీనామా చేయడంతో ఈ స్థానాలు ఖాళీ అయ్యాయి. వీరిద్దరూ ఆ తర్వాత ుఎఖలో చేరి ఉప ఎన్నికల్లో అధికార పార్టీ తరపున అభ్యర్థులుగా బరిలోకి దిగారు. ఇదిలా ఉంటే మధురాంతకం నియోజకవర్గం నుంచి27 మంది అభ్యర్థులు, ధరాపురం నుంచి30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

పెన్ పవర్
మార్కాపురం - ప్రకాశం

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు..

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వర్చువల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 06**



గిద్దలూరు నియోజకవర్గం గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోనే మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మార్కాపురం కలెక్టర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ -- విలేజ్ హెల్త్ క్లినిక్ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. గిద్దలూరు మండలంలోని వెల్లుపల్లి గ్రామానికి చెందిన విలేజ్ హెల్త్ సెంటర్ శిలాఫలకం ను ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలు స్థానికంగానే అందేలా ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ప్రజలు ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించగా, మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు.

# బైక్ కనిపిస్తే చాలు.. కేసుల మోత..!







**బైక్‌లకే ఫైన్ లు.. ఆటోలు, కార్లకు 'ఫ్రీ' పాస్**
**ట్రాఫిక్ తనిఖీల తీరుపై ప్రజల ప్రశ్నలు**
**ద్విచక్ర వాహనాలపైనే పోలీసులకు దృష్టి ఎందుకు**
**ఆటోలు,కారులను ఎందుకు చెక్ చేయరు..పత్రాలు ఎందుకు చూడరు**
**నిబంధనలు అందరికీ ఒకటే అయితే.. తనిఖీలు కూడా అందరికీ ఒకేలా ఉండాలి కదా**
**కొత్త ఎస్పీ దృష్టి సారించాలంటున్న వాహనదారులు**

**మార్కాపురం పెన్ పవర్ అక్టోబర్ 06**

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాల్సిందే. మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, వాహన పత్రాలు లేకపోవడం వంటి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేయడం చట్టబద్ధమే. అయితే ఈ నిబంధనలు కేవలం ద్విచక్ర వాహనాలకే పరిమితం కాకుండా అన్ని రకాల వాహనాలకు సమానంగా వర్తించాలన్నదే ప్రజల అభిప్రాయం. మార్కాపురంలో ప్రస్తుతం జరుగుతున్న ట్రాఫిక్ తనిఖీల తీరుపై సామాన్య వాహనదారుల్లో ఇదే ప్రశ్న తలెత్తుతోంది.

**బైక్ కనిపిస్తే ఆపుతున్నారు.. మిగతా వాహనాల సంగతేంటి..**

మార్కాపురం కలెక్టరేట్ రోడ్డు, బస్టాండ్ సెంటర్, పొదిలి రోడ్డు తదితర ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో ప్రధానంగా ద్విచక్ర వాహనాలను ఆపి బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు, హెల్మెట్, ట్రిపుల్ రైడింగ్, వాహన పత్రాలు తదితర అంశాలను పరిశీలిస్తున్నారని వాహనదారులు చెబుతున్నారు.అయితే అదే సమయంలో రహదారిపై ప్రయాణిస్తున్న ఆటోలు, కార్లను కూడా ఇదే స్థాయిలో తనిఖీ చేస్తున్నారా అన్న ప్రశ్న ప్రజల్లో వినిపిస్తోంది. ఒకే రోడ్డుపై అన్ని రకాల వాహనాలు తిరుగుతున్నప్పుడు నిబంధనల అమలులో కూడా అందరికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**కార్లు,ఆటోలపై ఎందుకు దృష్టి లేదు..:** మార్కాపురం పట్టణంలో పెద్ద సంఖ్యలో ఆటోలు రాకపోకలు సాగిస్తున్నాయి. అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించడం, ఫిట్‌నెస్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అంశాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సిన అవసరం ఉంది. నిబంధనల ఉల్లంఘన ఉంటే వాటిపైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే కార్లలో సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్ వంటి అంశాలపైనా పోలీసులు దృష్టి పెట్టాలని వాహనదారులు అంటున్నారు.బైక్ అయినా.. ఆటో అయినా, కారు అయినా, నిబంధన ఒకటే. మరి తనిఖీల్లో తేడా ఎందుకున్నదే ప్రజల ప్రశ్న.

**సామాన్యుడిపైనే భారం..:** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా విధించడం చట్టంలో భాగమే. అయితే తక్కువ ఆదాయంతో జీవించే సామాన్యుడిపై భారీ జరిమానా పడితే ఆ ప్రభావం నేరుగా కుటుంబ ఆర్థిక పరిస్థితిపై పడుతుందని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. కానీ ఎవరు తప్పు చేసినా ఒకే విధంగా చర్యలు ఉండాలి. పోలీసుల తనిఖీలంటే భయం కాకుండా.. చట్టం అందరికీ సమానంగా అమలవుతుందనే నమ్మకం ప్రజల్లో ఉండాలి అని ఓ వాహనదారుడు పేర్కొన్నారు.

**కొత్త ఎస్పీ దృష్టి సారించాలి..**

మార్కాపురానికి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ ఈ అంశంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఇది ఎస్పీపై వ్యక్తిగత ఆరోపణ కాదు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన అధికారి దృష్టికి ప్రజల్లో ఉన్న సమస్యను తీసుకెళ్లడమే లక్ష్యం. గత నెల రోజులుగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లపై ఎన్ని తనిఖీలు నిర్వహించారు. ఎన్ని కేసులు నమోదు చేశారు, ఎంత మొత్తంలో జరిమానాలు విధించారు, ఎన్ని బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించారు, అనే వివరాలను పరిశీలిస్తే వాహన తనిఖీల పరిస్థితి స్పష్టమవుతుందని ప్రజలు అంటున్నారు.పోలీసులపై వ్యతిరేకత కాదు, వ్యవస్థలో మార్పు కావాలి

**కొత్త జిల్లా.. కొత్త పోలీస్..**

ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. రోడ్డు భద్రత కోసం పోలీసులు చేస్తున్న తనిఖీలను ఎవరూ వ్యతిరేకించడం లేదు. అయితే చట్టం అమలులో సమానత్వం, తనిఖీల్లో పారదర్శకత, ప్రజలతో గౌరవంగా వ్యవహరించడం ఉంటే పోలీసులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని అంటున్నారు.నాయకత్వం నేపథ్యంలో మార్కాపురంలో ట్రాఫిక్ తనిఖీల తీరుపై ప్రజల్లో ఉన్న ఈ ప్రశ్నలకు సమాధానం రావాల్సిన అవసరం ఉంది.

# గిద్దలూరు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

**- ఎమ్మెల్యే ముత్తుముల**





**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 06**

గిద్దలూరు నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మార్కాపురం జిల్లా విజయ సునీతను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సమాలోచనలు నిర్వహించారు. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పరిస్థితి, నీటి లభ్యత, బోర్లు ఎండిపోవడం తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలతో పాటు దీర్ఘకాలిక పరిష్కార మార్గాలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అధికారులను కోరారు. అవసరమైన చోట్ల ప్రత్యామ్నాయ నీటి వనరుల ఏర్పాటు, బోర్ల మరమ్మతులు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి చర్యలను సమన్వయంతో చేపట్టి ప్రజలకు నిరంతర తాగునీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# వర్షాల కోసం జనార్ధనస్వామి సన్నిధిలో వరుణయాగం

**-సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు**
**-యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**
**-ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్ష -హోమగుండంలో ద్రవ్యాల సమర్పణ**

**కందుకూరు, పెన్ పవర్, అక్టోబర్ 6**



రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కందుకూరులో మంగళ వారం వరుణయాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక జనార్ధన స్వామి దేవాలయంలో నిర్వహించిన ఈ యాగంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. ముందుగా ఆలయ పండితులు, అధికారులు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు స్వాగతం పలికారు. అనంతరం జనార్ధనస్వామి, వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వరుణయాగ క్రతువులో పాల్గొని హోమగుండంలో ద్రవ్యాలను సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో వరుణదేవుడి అనుగ్రహంతో రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ వరుణయాగం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఈవో బైరాగి చౌదరి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉన్నం భాస్కర్‌రావు, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఘట్టమనేని హరిబాబు, వరప్రసాదరావు, భూషయ్య, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీను, జనసేన పట్టణ అధ్యక్షుడు కళ్యాణ్ గుమ్మా శివ, ముప్పవరపు వేణు, భవనాసి వెంకటేశ్వర్లు, మచ్చా మనోహర్, సూర్యనారాయణ, కంకణాల వెంకటేశ్వర్లు, కోటా కిషోర్, వాసు, రూబీ, రఫీ, జియావుద్దీన్, అహ్మద్, పసుపులేటి రమణయ్య, శివరామకృష్ణ, వడ్లమూడి చెంచు నారాయణ, వలేటి వెంకటేశ్వర్లు, చీదెళ్ళ పిచ్చయ్య, రాధాకృష్ణచార్యులు, నందనవనం రామసుబ్బారావు, యర్రా యోగేశ్వరరావు, చల్లా మహేంద్ర, నీలిశెట్టి సురేష్, నందికనమల లక్ష్మణరావు, పెట్లూరి సుబ్బారావు, తలమంచి బ్రహ్మయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

**- అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి డాక్టర్ డోలా..**

**జిల్లా కలెక్టర్ రాజాబాబు.. మ్యారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ అక్టోబర్ 06**





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అవసరమైన ఏర్పాట్లు చేయటంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈనెల 9వ తేదీన ముఖ్యమంత్రి జరుగుమల్లి మండలంలోని నర్సింగోలు గ్రామానికి రానున్న నేపథ్యంలో వీటికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు, రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణలతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. హెలిప్యాడ్, ప్రజా వేదిక, అనంతరం పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశానికి సంబంధించిన సభా స్థలాలలో పట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, మరుగుదొడ్లు, విఐపిలకు ఆహ్వానాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి చెప్పారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లపై వివిధ శాఖలకు ప్రత్యేక బాధ్యతలు కేటాయించామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తిచేసేలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. దీనికోసం ఆర్డిఓ ను సమన్వయ అధికారిగా నియమించామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, స్వర్ణ గ్రామ, స్వర్ణ అవార్డు సచివాలయాల అధికారి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రవికుమార్, వివిధ శాఖల జిల్లా, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# ఒంగోలులో కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై విజిలెన్స్ అధికారుల దాడులు - 175 కిలోల కల్తీ నెయ్యి స్వాధీనం



**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 06**

ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆదేశాల మేరకు, ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఫుడ్ సేఫ్టీ.. లీగల్ మెట్రాలజీ అధికారులతో కలిసి మంగళవారం ఒంగోలు నగరం లో నాగేంద్రనగర్ 2వ లైన్, నందు శివ గాయత్రి మిల్క్ డెయిరీ అండ్ నెయ్యి ప్రిపరేషన్ సెంటర్ పై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. తనిఖీలో సుమారు 170 కిలోల కల్తీ నెయ్యి గుర్తించగా, 95 కిలోల వెన్న, 75 కిలోల రుచి గోల్డ్ పామాయిల్, 4 కిలోల వనస్పతి, హానికర రసాయనాలు ఉపయోగించి నెయ్యి తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ నెయ్యిని హోటళ్లు, మెస్‌లు, బిర్యానీ హోటళ్లు, హోల్‌సేల్ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నెలకు సుమారు 3,000 కిలోల నెయ్యిని రూ.12.80 లక్షల విలువతో విక్రయిస్తూ, అధిక లాభాలు ఆర్జిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. కల్తీ నెయ్యి తయారు చేయడానికి ఉపయోగించిన సుమారు రూ.20 లక్షల సరుకును సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు నమూనాలను సేకరించి ప్రయోగశాల (ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ), చెన్నైకు పరీక్షల కోసం పంపించారు. కల్తీ నెయ్యి తయారు చేసి విక్రయిస్తున్న వారిపైనిత్యావసర వస్తువుల చట్టం, ఇతర చట్టాలను అనుసరించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. లీగల్ మెట్రాలజీ అధికారులు కూడా 05 కేసులు నమోదు చేశారని, ఇటువంటి కల్తీ నెయ్యిని ఏ సంస్థలైన అమ్మిన వారిపైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులతో పాటు ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలకు బి.ఆర్. ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు



**కందుకూరు, పెన్ పవర్, అక్టోబర్ 6**

కందుకూరు పట్టణంలోని షాదీఖానాలో ఈ నెల 1న నిర్వహించిన జిల్లా స్థాయి టైక్వాండో పోటీల్లో ప్రతిభ కనబరిచిన బి.ఆర్. ఆక్స్‌ఫర్డ్ పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 12, 13 తేదీల్లో అనంతపురం జిల్లా తాడిపత్రిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ టైక్వాండో పోటీల్లో పాల్గొనేందుకు వారు అర్హత సాధించారు. అండర్-19 విభాగంలో పి. అతుల్య సాత్విక్ (యు-63), అండర్-17 విభాగంలో జి. జష్వ (యు-70), డి. త్రినాథ్ (యు-45), అండర్-14 విభాగంలో అగస్త్య సాకేత్ (యు-32), పి. అగస్త్య సార్థక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను బి.ఆర్. ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు, టైక్వాండో ప్రకాశం జిల్లా సెక్రటరీ అబ్దుల్ సలాం, పాఠశాల డీన్, ప్రిన్సిపాళ్లు అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు మరింత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించి పాఠశాలకు, కందుకూరుకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## నేడు కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా వైద్య శిబిరం

### -ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి

**కందుకూరు, పెన్ పవర్, అక్టోబర్ 6**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని కుటుంబ సంక్షేమ, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్--2026 లో భాగంగా కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో అక్టోబర్ 7న మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ మెగా వైద్య శిబిరాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. శిబిరంలో కందుకూరు పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు వివిధ వైద్య విభాగాల నిపుణుల సలహాలు, ఆరోగ్య అవగాహన కల్పించడంతో పాటు ఎక్స్‌రే, ఈసీజీ, స్కానింగ్, వివిధ రకాల రక్తపరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు డాక్టర్ ఇంద్రాణి తెలిపారు. వ్యాధులను ముందస్తుగా గుర్తించి సకాలంలో చికిత్స పొందేందుకు ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు వైద్య శిబిరానికి హాజరై నిపుణుల సలహాలు పొందాలని డాక్టర్ ఇంద్రాణి విజ్ఞప్తి చేశారు.

## జగన్‌ను కలిసిన డిప్యూటీ చైర్మన్ తూమాటి

### -స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రకాశం జిల్లా అంశాలపై చర్చ



**కందుకూరు పెన్ పవర్, అక్టోబర్ 6**

తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ తూమాటి మాధవరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, ప్రకాశం జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జిల్లాలోని రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై కూడా చర్చ జరిగినట్లు పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి బ్రహ్మరథం పట్టిన అమ్మవారిపాలెం గ్రామస్తులు

### 1.97 కోట్లతో నిర్మించనున్న తారురోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నాగేశ్వరరావు.

### 13.5 లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన ఎమ్మెల్యే -స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలు గెలుచుకుంటామని ఎమ్మెల్యే ధీమా

**గుడ్లూరు, పెన్ పవర్, అక్టోబరు 06:**

స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు అమ్మవారిపాలెం ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఘజమాలతో స్వాగతం పలికి, దారి పొడవునా పూలవర్షం కురిపించి తమ ఎమ్మెల్యేపై వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు. అమ్మవారిపాలెం నుంచి రాజుగారి చింతలపాలెం వరకు, పల్లె పండుగ 3.0 కింద 1.97 కోట్లతో నిర్మించనున్న తారురోడ్డు పనులకు ఎమ్మెల్యే ఇంటూరి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గుర్రంపై ఊరేగిస్తూ గ్రామంలోకి తీసుకు వెళ్లారు. సన్నాయి, బ్యాండు మేళాల నడుమ గజమాలతో సత్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ స్థానాలను గెలుచుకుంటామని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ఈ రెండున్నర ఏళ్లలో వందల కోట్లతో తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే గెలిపిస్తాయన్నారు. నియోజకవర్గంలో గ్రామాల మధ్య లింకురోడ్లుకు తొలి ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేస్తున్నామని నాగేశ్వరరావు చెప్పారు. పల్లె పండుగ 1,2 ద్వారా సిసి రోడ్ల నిర్మాణాలు భారీగా జరిగాయన్నారు. ముఖ్యంగా ఇండోసోల్, బిపిసిఎల్ పరిశ్రమల ద్వారా చదువుకున్న



యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. అమ్మవారిపాలెం చెరువును 20 లక్షలతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే వెల్లడించారు. గ్రామ సమీపంలోని ఎలికేరుపై ఏడాదిలో బ్రిడ్జిలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ కాలనీ వాసులకు త్వరలో ఇళ్లపట్టాలు ఇస్తామని, గ్రామంలో మూడు బోర్లు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రీ సర్వే ద్వారా గతంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులు అన్ని తొలగిస్తామని చెప్పారు. తదనంతరం 13.5 లక్షలతో కొత్తగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఎమ్మెల్యే



ప్రారంభించారు. అనంతరం క్లినిక్ లో సాదారణ వైద్య పరీక్షలను ఎమ్మెల్యే వైద్య సిబ్బందితో చేయించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ టిడిపి అధ్యక్షుడు ముప్పా వీరశేఖర్, క్లస్టర్ ఇన్చార్జిలు చిత్తారి మల్లికార్జున, ఉమ్మనేని సుబ్బారావు, సొసైటీ అధ్యక్షులు నరాల మాలకొండారెడ్డి, దామా వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ డిఇ మాలకొండయ్య, మాజీ ఎంపీపీ ఏసుదాసు, టిడిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, వెంకయ్య, మేకల మాల్యాద్రి, వేణు, రాఘవులు, మద్దసాని కృష్ణ, రమణమ్మ, పద్మ, సుమతి, మెడికల్ ఆఫీసర్ రమ్య రెడ్డి, సీ. హెచ్.ఓ సుబ్బారావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

### ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలి

### ఎమ్మెల్యే వినతి పత్రం ఇస్తున్న అంగన్వాడి వర్కర్స్



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 06**

అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని బేస్తవారిపేట ప్రాజెక్టు, గిద్దలూరు ప్రాజెక్టు అంగన్వాడి వర్కర్లు శాసనసభ సభ్యు లు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి కి మంగళవారం వారి డిమాండ్ల ను విన్నవిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ గిద్దలూరు, బెస్తవారిపేట ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు డి స్వర్ణ , ఏ మునెమ్మ , భారతి ,టీవీ సుబ్బమ్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన నేటికీ అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందనన్నారు. అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లపై కూటమి ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు. అర్హులైన అంగన్వాడి వర్కర్లకు సంక్షేమ పథకాలు వితంతువు, వృద్ధాప్య, వికలాంగుల, ఒంటరి మహిళ పెన్షన్లు అమలు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అప్లై చేస్తే ప్రభుత్వ ఉద్యోగులని సంక్షేమ పథకాలు రాకుండా రిజెక్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మాకు ఏమైనా వేతనాలు ఇస్తున్నారా మేం తీసుకునేది గౌరవేతనం మాత్రమే నన్నారు . సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్కే అన్వర్ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు డి తామస్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు భవాని , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ పై వెళ్తున్న తహశీల్దార్ ఎమ్ ఆంజనేయ రెడ్డి కి ఘనంగా వీడ్కోలు



**గిద్దలూరు: పెన్ పవర్ అక్టోబర్ 06**

గిద్దలూరు మండల తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీ పై వెళ్తున్న ఆంజనేయ రెడ్డి కి మంగళవారం కార్యాలయం సిబ్బంది వీఆర్వో లు పట్టణ పౌరులు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు . ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తహశీల్దార్ ఎమ్. ఆంజనేయ రెడ్డి సేవలను కొనియాడారు. విధుల నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, ప్రజలకు అందించిన సేవలు, సిబ్బందితో సమన్వయం, పరిపాలనా దక్షతను ప్రశంసించారు. అనంతరం అధికారులు, సిబ్బంది శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయన బదిలీ అయిన కొత్త స్థానంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ విజయవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఏ నాయబ్ హుస్సేన్, సుబ్బారావు, మండల సర్వేయర్ ఎమ్ ఆంజనేయులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి భాస్కర్ రావు, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ రాష్ట్ర కోశాధికారి వై పి రంగయ్య, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అరిగేలా వెంకట రామయ్య,బి రాజశేఖర్ రెడ్డి, జి అచ్చయ్య, బి వెంకటేశ్వర్లు గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్ కుమార్, గ్రామ సర్వేయర్లు ఖాజావలి, రాము, వినోద్, మురళి, రమేష్ అందరూ గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓ ఆంజనేయులు, నాయకుడు అల్లూరయ్య అందరూ గ్రామ సహాయకుల ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు మార్కెట్ యార్డు చైర్మన్ బైలడుగు బాలయ్య, గిద్దలూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ లోక్కు రమేష్, బిల్లా రమేష్, తెలుగుదేశం టౌన్ ప్రెసిడెంట్ షేక్ షేన్సా వలి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి





**పొన్నలూరు, పెన్ పవర్ అక్టోబర్ 6**

ఈనెల 9వ తేదీన జరుగుమల్లి మండలం నర్సింగోలు గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టాదారు పాస్ పుస్తకం కార్యక్రమానికి పాల్గొంటున్నారు కనుక స్థానిక టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ఆధ్వర్యంలో బుధవారం టిడిపి మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ నర్సింగోలు సభను విజయవంతం చేయాలని మండలంలోని గ్రామాల నుంచి ప్రతి ఒక్క కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని సూచించారు. అనంతరం వర్చువల్ విధానం ద్వారా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ నర్సింగోలులో జరిగే సమావేశానికి మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు సమావేశంలో పాల్గొని సభను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ నెలలోనే ఎంపీటీసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్నారు ప్రతి ఒక్కరు ఇప్పటినుంచే సంసిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కర్ణకోటిరెడ్డి, కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, మోరు బోయిన మాల్యాద్రి, పల్లపోతు ప్రసాద్,అనుమోలు సుధాకర్ బాబు, మన్నెం రమణయ్య, వడ్డే మాల్యాద్రి, మండవ మురళీమోహన్, నంది కనుమ బ్రహ్మయ్య,అనుమోలు రాజా రవీంద్ర,సన్నమూరి నరసింహారావు, గట్టిబోయిన మల్లికార్జునరావు, బోయపాటి రమణారెడ్డి, ఉన్నం శ్రీనివాసరావు, ఎర్ర నరేంద్ర, చల్లా శ్రీనివాసరావు, జి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై ఒంగోలు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు

### అదుపులోకి 8 మంది.. రూ.7600/- నగదు స్వాధీనం



**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 06**

ప్రకాశం జిల్లా మద్దిపాడు పోలీస్ స్టేషన్ దొడ్డవరం గ్రామ శివారు పొలాల్లో మంగళవారం పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ కమలాకర్ ఆధ్వర్యంలో ఎస్సై చెంచయ్య , ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా వారి సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.7600/- నగదు స్వాధీనం చేసుకున్నారు. వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు నిమిత్తం మద్దిపాడు పోలీస్ స్టేషన్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పగించినట్లు ఎసై చెంచయ్య తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే, వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ సిఐ 9121102113,పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

## హామీలు ఇచ్చి మరోసారి మభ్యపెడతారా

### వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్



**మార్కాపురం పెన్ పవర్ అక్టోబర్ 06**

ఎన్నికల నేపథ్యంలో హడావుడిగా హామీలు ఇస్తూ కూటమి నేతలు మరోసారి రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. అమ్మ ఒడి పథకం కొంతమందికీ తదితర పథకాలను మరోసారి ఇస్తామని ప్రకటిస్తూ ప్రజలను మోసానికి గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలు మైనార్టీలకు దూలహన్పథకం,యూవతకు నిరుద్యోగ భృతి 3000, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 1500, వాలంటీర్ల కు గౌరవ వేతనం 10,000 ఉచిత ఇసుక, వంటి అనేక కీలక హామీలను ఇచ్చి అమలు చేయలేని కూటమి ప్రభుత్వం కొత్తగా హామీలు ఇస్తే ఎంతవరకు అమలు అవుతాయో ప్రజలు ఓసారి ఆలోచించాలన్నారు. పదేపదే మోసపోయేందుకు రాష్ట్ర ప్రజలు కూడా సిద్ధంగా లేరన్న విషయాన్ని కూటమి నేతలు గ్రహించాలని ఆయన హితవు పలికారు. అయినా మోసం చేస్తామంటూ హామీలు ఇస్తే ప్రజలే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని కూటమి సర్కార్కు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఆ తరువాత కొత్త హామీలు ఇస్తే బాగుంటుందని కూటమి ప్రభుత్వా నేతలకు ఆయన సూచించారు. పాత హామీలను విస్మరించి కొత్త హామీలు ఇస్తామంటే ప్రజలు కూడా నమ్మేందుకు సిద్ధంగా లేరని ఆయన వెల్లడించారు.

# మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి



## మార్కాపురం జిల్లా డిపిఎం దానం వెల్లడి



**అర్ధవీడు,పెన్ పవర్, అక్టోబర్ 6**

డ్వాక్రా సంఘ మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలని మార్కాపురం జిల్లా డిపిఎం డి దానం వెల్లడించారు. మంగళవారం మండల కేంద్రమైన అర్ధవీడు మండల మహిళ సమైక్య కార్యాలయం నందు మండలంలోని వివోఏలకు నేషనల్ ఎంటర్ప్రెన్యూర్ షిప్ కాంపెయిన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విఓఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డ్వాక్రా సంఘాల సభ్యులు ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాలను తెలియజేశారు. స్థానికంగా లభించే వ్యవసాయ ఉత్పత్తులతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయాలని సూచించారు. ఉత్పత్తుల నాణ్యత, పరిశుభ్రత, ప్యాకేజింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని డిపిఎం సూచించారు. తయారు చేసిన ఉత్పత్తులకు బ్రాండింగ్, మార్కెటింగ్ ద్వారా మంచి గుర్తింపు తీసుకురావాలని తెలిపారు. శిక్షణలో భాగంగా పిఎంఎఫ్ ఎంఈ, సీడ్ కాపిటల్ సంబందించిన హయ్యర్ ఆర్డర్ ఎంటర్ప్రెన్యూర్ లను గుర్తించి వారికీ లీగల్ కంప్లైన్స్, ఉద్యమ్ రిజిస్ట్రేషన్, ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ రిజిస్ట్రేషన్ గురించి అవగాహనా కల్పించారు. ఈ పథకం ద్వారా అందుబాటులో ఉన్న రుణ, ప్రోత్సాహక సదుపాయాలపై వివరించారు. బ్యాంకు రుణాల కోసం అవసరమైన దరఖాస్తు ప్రక్రియ, పత్రాల గురించి విఓఏలకు వివరించారు. విఓఏలు తమ పరిధిలోని డ్వాక్రా సంఘాల సభ్యులకు ఈ పథకంపై అవగాహన కల్పించాలని సూచించారు. అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి పథకం ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఈ పథకాలు ఉపయోగపడుతుందని డిపిఎం పేర్కొన్నారు. సంఘ సభ్యులు సమష్టిగా యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని డిపిఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో డిపిఎం డి దానం, ఏపీఎం బి. హేమలత, సీసీ లు జివి గురవయ్య, బి శారదా, స్త్రీనిధి మేనేజర్ రాజేశ్వరి, అకౌంటెంట్ శ్రీదేవి, విఓ ఓబిలు, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి

**మధ్యవర్తిత్వంపై ప్రజలకు అవగాహన కల్పించిన మండల న్యాయ సేవ సాధికారత సంస్థ సభ్యులు బ్లెస్సింగ్ టన్**



**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 6.**

కక్షిదారులు తమ సమస్యలను మధ్యవర్తిత్వం ద్వారా తామే పరిష్కరించుకునే విధంగా కృషి చేయాలని కొమరోలు మండల న్యాయ సేవ సాధికారిక సంస్థ సభ్యులు కొడవటి కంటి బ్లెస్సింగ్ టన్ సూచించారు. కొమరోలు మండల న్యాయ అవగాహన సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం కొమరోలు మధ్య వర్తిత్వంపై ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు మండల సేవాసాధికారిత సంస్థ సభ్యులు బ్లెస్సింగ్ టన్ మాట్లాడుతూ, మధ్యవర్తిత్వం ద్వారా కక్షిదారులు తమ సమస్యలను తామే పరిష్కరించుకునే అవకాశం కల్పించే ప్రక్రియ అని పేర్కొన్నారు. మధ్య వత్రుత్వం కేవలం పూర్తిగా స్వచ్ఛంద ప్రక్రియ అని మండల సేవన్ అధికార సంస్థ సభ్యులు డాక్టర్ ఎస్కే ఖాజా వలి తెలిపారు. కార్యక్రమంలో మధ్యవర్తిత్వం ద్వారా సమస్యల పరిష్కారం అనే కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భైరవకోనలో భక్తిశ్రద్ధలతో వరుణ యాగం



**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 6**

జిల్లాలో ప్రముఖ పర్యాటక శైవక్షేత్రంగా పేరుగాంచిన భైరవకోన భైరవేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం వరుణ యాగం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యాం సుందర్ రాజు సూచనలతో, ఆలయ కార్యనిర్వహణాధికారి వంశీకృష్ణారెడ్డి పర్యవేక్షణలో వరుణ జపం, వరుణ యాగం, సహస్ర ఘటాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు ఆనందంగా ఉండాలనే సంకల్పంతో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వరుణ యాగాలు నిర్వహించినట్లు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామ్ సుందర్ రాజు తెలిపారు వరుణ యాగం, సహస్ర ఘటాభిషేకం కార్యక్రమాలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భైరవ స్వామిని దర్శించుకున్నారు అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

# రాష్ట్రవ్యాప్తంగా 265 విలేజ్ హెల్త్ క్లినిక్స్ ప్రారంభం

**కలెక్టరేట్ లో వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు**



**మార్కాపురం పెన్ పవర్ అక్టోబర్ 06**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 265 విలేజ్ హెల్త్ క్లినిక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. రాష్ట్రస్థాయి వర్చువల్ ప్రారంభోత్సవంలో భాగంగా మార్కాపురం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎం. విజయ సునీత మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందించడమే విలేజ్ హెల్త్ క్లినిక్స్ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులోనే ప్రాథమిక వైద్యం, ఆరోగ్య సేవలు అందేలా ఈ క్లినిక్స్ కీలకంగా మారతాయని తెలిపారు. గ్రామాల్లోనే ప్రజలకు వైద్య పరీక్షలు, మందులు, తక్షణ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, దీనివల్ల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన శిలాఫలకాలను కలెక్టర్, ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా చెత్త వేరు చేయాలి

**బిన్ బ్యాగ్ వినియోగంపై అవగాహన కల్పించిన అధికారులు**






**సంతమాగులూరు, పెన్ పవర్, అక్టోబర్ 6**

కామేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఇంటిని సందర్శించి బిన్ బ్యాగ్ వినియోగం, దాని ఆవశ్యకతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి శివరాం ప్రసాద్, మోహన్ చంద్ ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, గ్రామాల హరిత రాయబారులు ఇంటింటికీ వెళ్లి బిన్ బ్యాగ్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా శివరాం ప్రసాద్, మోహన్ చంద్ మాట్లాడుతూ ఇంటి నుంచి వెలువడే చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు బిన్ బ్యాగ్ ఎంతో అవసరమన్నారు. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించడం ద్వారా గ్రామంలో పరిశుభ్రతను కాపాడటంతో పాటు పరిసరాల్లో దుర్వాసన, దోమలు, ఈగలు వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం బిన్ బ్యాగ్‌ను తప్పనిసరిగా వినియోగించి గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పూర్ణ, దేగల రాజేశ్వరి, పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఆయా గ్రామాల హరిత రాయబారులు పాల్గొన్నారు.

# పేదలకు ఉచిత విద్యుత్ అందించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

**కొండిశెట్టి వెంకటరమణయ్య**

**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 6**

దేశంలో పేదలకు ఉచిత విద్యుత్తు అందించడమే ధ్యేయంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బిజెపి మాజీ కార్యవర్గ సభ్యులు సి ఎస్ పురం మండల బిజెపి ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య అన్నారు ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం మరియు 25 వసంతములు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆర్ అండ్ బి ఆవరణలో మంగళవారం డిప్యూటీ డిఇ డి.వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సేవా సేతు అభియాన్ కార్యక్రమం ను నిర్వహించారు ఈ కార్యక్రమమునకు మాజీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండిశెట్టి వెంకటరమణయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కార్పొరేషన్, మున్సిపాలిటీ,గ్రామీణ, పట్టణ, పల్లె పల్లె ప్రాంతాల్లో నివసించే బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఎస్ టి, ఎస్ సి, వర్గాలకు ఉచితంగా టువార్డ్స్ సోలార్ ప్లాంట్ ను ఇవ్వడమే కాకుండా ప్రతి ఒక్కరికి త్రీ వాట్స్ సోలార్ కరెంటు 78 వేల రూపాయలు సబ్బిడీతో రూ, 1,22,000/ - లతో 6 శాతం వడ్డీ తోటి బ్యాంకులో సౌకర్యం కల్పిస్తుందని తద్వారా ప్రజలందరూ ఎక్కువ కరెంటు, తక్కువ కరెంట్ బిల్లు ఆదా చేసుకునే సదుపాయం కల్పిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ ఎస్ కె జిలాని, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కొప్పురపు వెంకట సుబ్బారావు, పోశం సూర్యచంద్రరావు, బొంతల అజరత్ కుమార్, తెలుగుదేశం నాయకులు మాజీ సర్పంచ్ సోమిశెట్టి వెంకటనారాయణ, పత్తు మస్తాన్, పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ, కరెంట్ డిపార్ట్మెంట్, బ్యాంక్ అధికారులు, సారా ప్రాజెక్ట్ కంపెనీ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యఘర్‌కు బ్యాంకుల అండ.. నూరు శాతం రుణ సౌకర్యం

**- ఏపీజీబీ పుట్ట వారి పాలెం శాఖ మేనేజర్ సుబ్రమణ్యం**

**సంతమాగులూరు, పెన్ పవర్, అక్టోబర్ 6**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణతోపాటు విద్యుత్ ఖర్చులను ఆదా చేసుకునేలా సబ్సిడీతో అమలు చేస్తున్న పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజనకు లబ్ధిదారులకు నూరు శాతం రుణ సౌకర్యం కల్పించేందుకు బ్యాంకులు సహకరిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు పుట్టవారిపాలెం శాఖ మేనేజర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన మొత్తాన్ని రుణంగా అందించడం ద్వారా లబ్ధిదారులపై ఒకేసారి ఆర్థిక భారం పడకుండా బ్యాంకులు తోడ్పడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ సబ్సిడీతోపాటు బ్యాంకు రుణ సౌకర్యం అందుబాటులో ఉండటంతో సొంత నిధులు పెద్దగా ఖర్చు చేయకుండానే ఇంటిపై సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందని వివరించారు.

**రుణ సౌకర్యంతో ప్రారంభ పెట్టుబడి భారం తగ్గింపు**

సంతమాగులూరు మండల పరిషత్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధులు పాల్గొని పీఎం సూర్యఘర్ పథకం ప్రయోజనాలు, లబ్ధిదారులకు బ్యాంకులు అందించే సహకారంపై విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన రుణాన్ని బ్యాంకుల ద్వారా పొందడం వల్ల ప్రారంభ పెట్టుబడి భారం తగ్గుతుందని, ప్రభుత్వ సబ్సిడీ అందడంతో రుణ భారాన్ని నిర్వహించుకోవడం సులభమవుతుందని తెలిపారు.

**సబ్సిడీతో పాటు బ్యాంకుల సహకారం కీలకం**

సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు ద్వారా దీర్ఘకాలంలో విద్యుత్ బిల్లుల వ్యయాన్ని తగ్గించుకోవడంతోపాటు సంప్రదాయ విద్యుత్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవచ్చని అధికారులు తెలిపారు. పథకం విజయవంతంగా అమలు కావడంలో బ్యాంకుల రుణ సహకారం కీలకమని పేర్కొన్నారు. అర్హులైన వినియోగదారులకు రుణ దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాలు, బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పించేందుకు బ్యాంకు ప్రతినిధులు సహకరిస్తారని తెలిపారు.




**25 ఏళ్ల పాటు సాంకేతిక సేవలు**

సన్‌లైట్ గ్రీన్ ఎనర్జీ సంస్థ డైరెక్టర్ నల్లమల్లి గురుమూర్తి మాట్లాడుతూ సౌర విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేసిన నాటి నుంచి 25 సంవత్సరాల పాటు నిరంతర సేవలు అందిస్తామని తెలిపారు. లబ్ధిదారులకు బ్యాంకు రుణ సౌకర్యం పొందడంలో అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు.

**విద్యుత్ శాఖ అధికారుల సూచనలు**

అద్దంకి ఏపీసీపీడీసీఎల్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంతమాగులూరు విద్యుత్ శాఖ ఏడీఈ ఎస్. సుబ్రహ్మణ్య శివప్రసాద్, సంతమాగులూరు ఎలక్ట్రికల్ ఏఈ దీపక్‌రెడ్డి పాల్గొన్నారు. సూర్యఘర్ పథకాన్ని అర్హులైన విద్యుత్ వినియోగదారులందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో కొప్పెరపాడు శాఖ మేనేజర్ వాసు, సిబ్బంది కృష్ణ, పెద్దబాబు, సన్‌లైట్ గ్రీన్ ఎనర్జీ సంస్థ ప్రతినిధులు నల్లమల్లి గురుమూర్తి, గంగ్రు రామిరెడ్డి, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో ప్రజా వైద్య సేవలను బలోపేతం చేయాలి

**-ప్రైవేట్ ఆసుపత్రులపై వచ్చిన ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరపాలి**

**-సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన నేతి మహేశ్వరరావు**



**కందుకూరు, పెన్ పవర్, అక్టోబర్ 6**

కందుకూరు నియోజకవర్గంలో ప్రజా వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని, కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య విధానాలు, శస్త్రచికిత్సలు, బిల్లింగ్ విధానం, రోగులకు అందుతున్న సేవలపై ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఆరోపణలపై నిష్పాక్షికంగా సమగ్ర విచారణ జరపాలని ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు నియోజకవర్గ నాయకుడు, చార్టర్డ్ అకౌంటెంట్ నేతి మహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కందుకూరు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ వైద్య సేవలు తగిన స్థాయిలో అందుబాటులో లేకపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు అనివార్య పరిస్థితుల్లో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో రోగుల ప్రయోజనాలు, అవసరమైన చికిత్స, వైద్య నైతిక విలువలు పాటిస్తున్నారా అనే అంశాలను సంబంధిత అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. శాకవరం గ్రామానికి చెందిన సుమారు పదేళ్ల బాలుడు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న సమయంలో బైక్ ప్రమాదంలో కాలికి గాయం కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వచ్చిన ఫిర్యాదుపై వైద్య నిపుణుల కమిటీతో విచారణ జరిపించాలని కోరారు. శస్త్రచికిత్స అవసరమా, రోగి గుండె పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఇతర వైద్య నిపుణుల అభిప్రాయం తీసుకున్నారా, శస్త్రచికిత్సకు ముందు అవసరమైన జాగ్రత్తలు పాటించారా వంటి అంశాలను పరిశీలించాలన్నారు. అదేవిధంగా మోపాడు గ్రామానికి చెందిన ఓ రైతు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతూ పడిపోవడంతో గాయపడగా, కందుకూరులో శస్త్రచికిత్స అనంతరం మృతి చెందినట్లు వచ్చిన ఫిర్యాదుపై కూడా సమగ్ర వైద్యపరమైన విచారణ జరపాలని కోరారు. శస్త్రచికిత్స అవసరమా, ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలు ఉన్నాయా, రోగి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారా అనే అంశాలు నిపుణుల పరిశీలనలో తేలాల్సి ఉందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కు సంబంధించిన కొన్ని కేసుల్లో అవసరం ఉన్నా లేకపోయినా శస్త్రచికిత్సలు చేస్తున్నారని, వాస్తవ వైద్య ఖర్చుల కంటే అధిక మొత్తాలతో బిల్లులు చూపిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయని మహేశ్వరరావు తెలిపారు. సంబంధిత కేస్‌షీట్లు, ఆపరేషన్ రికార్డులు, బిల్లులు, పరీక్షా నివేదికలు, సీఎంఆర్ఎఫ్ క్లెయిమ్‌లను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఇటీవల కందుకూరులోని కోటారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ యువకుడికి క్యాన్సర్ సంబంధిత ప్రత్యేక వైద్యం అవసరమైన సందర్భంలో, ఆ సదుపాయం అందుబాటులో లేకపోతే ఉన్నత స్థాయి ఆసుపత్రికి సకాలంలో రిఫర్ చేశారా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కొంతమంది వైద్య సిబ్బంది ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులు కూడా వస్తున్నాయని, అవి వాస్తవమైతే నిబంధనల ప్రకారం విచారణ జరిపి విధి నిర్వహణ, ప్రయోజనాల ఘర్షణ తదితర అంశాలను పరిశీలించాలని కోరారు. వైద్య నిపుణులతో మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి అవసరమైన కేసులను పరిశీలించాలని, కేస్‌షీట్లు, ఆపరేషన్ రికార్డులు, డిశ్చార్జ్ సమ్మరీలు, బిల్లులు, పరీక్షా నివేదికలు, సీఎంఆర్ఎఫ్ క్లెయిమ్‌లను పరిశీలించాలని ఆయన డిమాండ్ చేశారు. వైద్య నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది హాజరు, విధి నిర్వహణ, మందులు, వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలపై నిరంతర సమీక్ష నిర్వహించి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. పై ఆరోపణలను ముందుగానే నిజమని నిర్ధారించడం లేదు. నిష్పాక్షిక విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాలని మాత్రమే కోరుతున్నాం. పేదవాడి ప్రాణానికి, ధనవంతుడి ప్రాణానికి సమానమైన విలువ ఉండాలి. తప్పు నిర్ధారణ అయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి" అని నేతి మహేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరు ప్రాంతంలో ప్రజలు అనివార్య పరిస్థితుల్లో ఖరీదైన ప్రైవేట్ వైద్యంపై ఆధారపడాల్సిన పరిస్థితి తగ్గించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### తల్లులకు అవగాహన కల్పించిన అంగన్వాడీ సిబ్బంది





**కందుకూరు, పెన్ పవర్, అక్టోబర్ 6**

9వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల్లో భాగంగా కందుకూరు ఏ సెక్టార్ పరిధిలోని బషీర్ కాలనీ--1 అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీఓ ఉషారాణి ఆదేశాల మేరకు సూపర్వైజర్ యు. ప్రభావతి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం పరిధిలోని తల్లులకు సమతుల్య ఆహారం, పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అన్ని రకాల ఆహార పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం పాలిష్ చేసిన బియ్యాన్ని ఎక్కువగా వినియోగిస్తూ రాగులు, సజ్జలు, జొన్నలు వంటి చిరుధాన్యాలను పక్కన పెడుతున్నారని, వాటిని కూడా ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలతో పాటు ఆకుకూరలు, ఇతర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను పిల్లలకు అందిస్తే వారి ఎదుగుదల మెరుగుపడి ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా బరువు తక్కువగా ఉండే సమస్యలను నివారించవచ్చని అవగాహన కల్పించారు. అలాగే ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకంపై గర్భిణులకు అవగాహన కల్పించారు. గర్భిణిగా నమోదు అయిన వెంటనే పథకానికి సంబంధించిన అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలను సక్రమంగా సమర్పించుకోవాలని సూచించారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు పథకం ద్వారా అందే ఆర్థిక సహాయంపై వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఇర్ఫానా, హసీనా, నీలిమ, స్నేహలత, మీరమ్మ, ఆయా రహంతున్నిసా, కేంద్ర పరిధిలోని తల్లులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం వరుణ జపాలు, యాగం

### శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శాస్త్రోక్తంగా పూజలు



**మార్కాపురం పెన్ పవర్ అక్టోబర్ 06**

పట్టణంలోని ప్రసిద్ధ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ప్రత్యేక వరుణ జపాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన ఆలయాల్లో వరుణ యాగాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మార్కాపురం ఆలయంలో కూడా ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో అర్చకులు నీటిలో కూర్చొని వరుణ జపాలు చేశారు. రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉండాలని, పట్టణాలు, గ్రామాలు పచ్చదనంతో కళకళలాడాలని, అధిక వర్షాలు కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని, వరుణ దేవుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గొలమారి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సస్యశ్యామలం కావాలని ఆకాంక్షిస్తూ దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా వరుణ జపాలు, యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారన్నారు.

# మందు బాబులకు జరిమానా.. జైలు శిక్ష

### ట్రాఫిక్ సీఐ హజరతయ్య

**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 06**

జిల్లా ఎస్పీ బి హర్షవర్ధన్ రాజి ఆదేశాల మేరకు విలిజిబుల్ పోలీసింగ్.. వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీసులు వాహనాలు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఒంగోలు ట్రాఫిక్ సీఐ సి.హెచ్ హజరతయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. 12 మందిని మంగళవారం స్థానిక కోర్టు వారి వద్ద హాజరు పరచగా 09 మంది వాహనదారులకు రూ. 10,000/- వేలు చొప్పున 90,000/- జరిమానా విధించారని, మిగిలిన ముగ్గురికి ఒక్కొక్కరికి 2 రోజులు చొప్పున జైలు శిక్ష విధించడం జరిగిందని సిఐ హజరతయ్య తెలిపారు. వాహనచోదకులు ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని , వాహనదారులందరూ మోటార్ వెహికల్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని సిఐ హజరతయ్య సూచించారు.

# నారాయణస్వామి ఆలయములో భక్తిశ్రద్ధలతో వరుణ యాగం

## కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖులు





**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 6**

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని ఆకాంక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ పిలుపు మేరకు మంగళవారం జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో వరుణ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నారాయణస్వామి, ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు, పుష్పాలతో సుందరంగా అలంకరించి విశేష పూజలు చేపట్టారు. అనంతరం ప్రత్యేక మండపంలో పీఠంపై నారాయణస్వామి చిత్రపటాన్ని ప్రతిష్ఠించి కలశస్థాపన చేశారు. వేద పండితులు నీటిలో కూర్చొని వేదమంత్రాలను పఠిస్తూ శాస్త్రోక్తంగా హోమ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా గణపతి పూజ నిర్వహించి, అనంతరం వరుణ జపం, వరుణ యాగం, సహస్ర ఘటాభిషేకం, పూర్ణాహుతి కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి వరుణ జపం వరుణయాగం నిర్వహించారు ప్రత్యేక పూజ హోమా కార్యక్రమాలలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి నాగిశెట్టి చిన్న మాలకొండయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడకుండా స్వామివారి కృప కటాక్షాలతో రాష్ట్రములో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు రైతులకు ప్రజలకు సాగునీరు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వరుణ దేవుని ప్రార్ధించినట్లు తెలిపారు భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొని యాగా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఒంగోలు పార్లమెంట్ టిడిపి కార్య నిర్వాహ కార్యదర్శి నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, మండల సొసైటీ చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, చావా సుబ్బయ్య, టి లక్ష్మీనారాయణ, కె వెంకట కొండయ్య, నీటి సంఘం అధ్యక్షులు దొనపాటి మోహన్ రెడ్డి, బత్తుల పూర్ణ, చందలూరి బాలకాశయ్య, ఆలయ సిబ్బంది గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య యాజమాన్యం పై చర్యలేవి

## అక్టోబర్ 12 న ఒంగోలు లో మహాధర్నా



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 06**

గిద్దలూరు పట్టణంలోని ఖాదర్ వలి స్వామి దర్గాలో మంగళవారం సోషలిస్ట్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ వై కె విశ్వనాథ్ మాదిగ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ థౌసిక్ , మౌలాబీ తల్లీ కొడుకుల మృతులకు కారకులైన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలనీ ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలంలోని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించి విద్యార్థి సయ్యద్ తౌసిఫ్, పుత్రశోకంతో తల్లి మౌలాబి నా కొడుకును హత్యచేసి నాకు కడుపు కోత మిగిల్చారని స్కూల్ ముందే 7నెలలపాటు నిరసన వ్యక్తంచేసి రాజ్యాంగ వ్యవస్థలు తనకు న్యాయం చేయలేదని చివరికి సెప్టెంబర్ 12 న ఆత్మహత్య చేసుకొని మరణించిందనీ ఆయనఅన్నారు. ఈ మరణాలకు సంబంధించి బాధితులకు న్యాయం జరగకపోవడం వలన సెప్టెంబర్ 21వ తేదీన ఒంగోలు జిల్లా కేంద్రంలో ధర్నా చేయడం జరిగిందని. కానీ అధికారుల నుండి గానీ, ప్రభుత్వం నుండి గానీ ఎలాంటి స్పందన లేకపోవడం వలన అక్టోబర్ ఒకటవ తేదీన ఒంగోలు అంబేద్కర్ హాల్లో ముస్లిం మైనార్టీ సంఘాలు, దళిత బహుజన సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల తరపున రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించామన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొన్నారని. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని సంఘాల నాయకులు కలసి ధర్నా చేయాలని నిర్ణయించామన్నారు. అక్టోబర్ 12వ తేదీన ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా 50 వేల మందితో మహాధర్నా చేయాలని మందకృష్ణ మాదిగ , దళిత బహుజన సంఘాలు నిర్ణయించాయన్నారు. ఈ నేపథ్యంలో గిద్దలూరు కేంద్రంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ పత్రికా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సోషలిస్టు పార్టీ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ ప్రసంగించారు. అయన మాట్లాడుతూ ఈ మహాధర్నాలో భాగంగా అన్ని నియోజకవర్గాలలో సన్నాహక రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుచున్నవని. అందులో భాగంగా ఈ నెల 9వ తేదీ సాయంత్రం 2 గంటలకు గిద్దలూరు షాదిఖానలో ఛలో ఒంగోలు కలెక్టరేట్ మహాధర్నా విజయవంతం కోసం రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతున్నదని. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్ ఎఆర్ పీఎస వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని, 9వ తేదీ గిద్దలూరు నియోజకవర్గం కేంద్రంలో ఉన్న ముస్లిం మైనారిటీ దళిత బహుజన సంఘాల నాయకులు ప్రజాస్వామికవాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని అక్టోబర్ 12న ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరుగు మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డాక్టర్ వై కె విశ్వనాథ్ మాదిగ,ఎమ్ ఎస్ పి జాతీయ అధికార ప్రతినిధి కొండేపోగు దేవ ప్రభాకర్ ఎమ్ ఎస్ పి నియోజకవర్గ ఇంచార్జ్ , మహబూబ్ బాషా మైనారిటీ ఆధ్యక్షులు,పఠాన్ కాదర్ ఖాన్ ,మౌలానా అబ్దుల్ రషీద్ హాఫీజ్ ఉస్మాన్ ,పఠాన్ లతీఫ్ ఖాన్, షైక్ దాదాపీరా, కె వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్ గిద్దలూరు ఇంచార్జ్ ,సందాల కాసయ్య మాదిగ మండల ఎమ్ ఎస్పీ ఆధ్యక్షులు,కాలువ భాస్కర్ అధికారప్రతినిధి, కె పెద్దఓబయ్య మాదిగ , ఎమ్ ఆర్ పీఎస్మండల ఆధ్యక్షులు, నాగరాజు మాదిగ , ఎమ్ ఆర్ పి ఎస్ అధికారప్రతినిధి 1సిరివెళ్ల ఆంటోన తదితరులు పాల్గొన్నారు.

# నరవ బయనపల్లెలో ఉరుసు మహోత్సవంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ అక్టోబర్ 06**

గిద్దలూరు మండలంలోని నరవ బయనపల్లె గ్రామంలో ఆస్థానయే మాలిక్ పునఃప్రారంభం, శ్రీ హజరత్ దస్తగిరి స్వాముల వారి ఉరుసు మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఉరుసు మహోత్సవానికి హాజరైన అశోక్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, స్థానికులు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డిని శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఉరుసు మహోత్సవం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో మత పెద్దలు,గిద్దలూరు మండలం ప్రముఖులు, కూటమి నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉరుసు మహోత్సవంలో పాల్గొన్నారు.

# ఘనంగా జహీరా జన్మదిన వేడుకలు




**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 6**

పొదిలికి చెందిన షేక్ మదర్ భాష, షేక్ సుష్మియాల కుమార్తె సనా జహీరా మూడో పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. హైదరాబాద్ నగరంలో ప్రముఖ టౌన్షిప్ లో ఈ వేడుకలను మంగళవారం నాడు ఎంతో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జహీరా పుట్టినరోజుకు సంబంధించిన భారీ కేక్ ను కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారి జహీరా తల్లిదండ్రులతోపాటు బంధుమిత్రులు పాల్గొని ఆశీర్వదించారు.

# గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు వైద్య సేవలను చేరువు చేయడం ప్రభుత్వ లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ పి రాజబాబు - జిల్లాలో తొలి విడతగా 14 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించిన కలెక్టర్



**ఒంగోలు కలెక్టరేట్, పెన్ పవర్ అక్టోబర్ 06**

ప్రకాశం జిల్లాలో గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్‌లు) కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రస్థాయిలో 2006 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు (విలేజ్ హెల్త్ క్లినిక్‌లు) ను రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అనంతరం ప్రకాశం జిల్లా పీజీఆర్ఎస్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించి, జిల్లాలో తొలి విడతగా 14 విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ కావడానికి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రజల ఇంటి ముంగిటకే ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లను సద్వినియోగం చేసుకొని, అందుబాటులో ఉన్న వైద్య సేవలను పొందాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో తొలి విడతగా 14 కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ ఆరోగ్య మందిర్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అనగా బీఎస్సీ నర్సింగ్ క్వాలిఫికేషన్ తోను ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు సేవలు అందిస్తారని వారు తెలిపారు. వీరు మాతాజీ సంరక్షణ సేవలు వ్యాధినిరోధక టీకాలు బిపి షుగర్ థైరాయిడ్, దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్ వంటి వాటికి మానసిక సంబంధ వ్యాధులకు రిఫరల్ సేవలు చికిత్సలు అందిస్తారని యోగ వంటినైపుణ్యాలను సైతం ప్రజలకు నేర్పిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్, ప్రోగ్రాం అధికారులు బి. శ్రావణ్ కుమార్, డాక్టర్ ఎస్.కె. నబి , పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఎన్ హెచ్ ఎం డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం అధికారి సుబ్బలక్ష్మి, ప్రకాశం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. సుమన, కందుకూరి డివిజన్ ఈఈ కె కొండేపి డివిజన్ ఇంజనీర్ జై బాబు, ఒంగోలు ఏకేవీ ప్రసాద్, ఒంగోలు జేఈ ఎన్ రామ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస మీడియా అధికారి బి. నరసింహారావు, డిప్యూటీ డెమో కె.ఏ రాజు, ప్రోగ్రాం అధికారులు, ఎపిడమిక్ సెక్షన్ పర్యవేక్షకులు ఎం మోహన్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సి నాగులవరం పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డిఇఓ సంజీవి, ఏసి ఆర్ కొండారెడ్డి



**సి ఎస్ పురం, పెన్ పవర్ అక్టోబర్ 6**

మండలంలోని సి నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం డిప్యూటీ డిఈఓ సంజీవి, జిల్లా పరీక్షల విభాగం ఏసి ఆర్ కొండారెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా తరగతి గదులలో బోధన విధానాన్ని విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠశాలలో విద్యాబోధన, మౌలిక వసతులు, మధ్యాహ్న భోజన పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి భోజనం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు ప్రతి విద్యార్థి అభ్యాసన స్థాయిని గుర్తించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు ఈ కార్యక్రమంలో సి ఎస్ పురం, కనిగిరి, పెద్ద చెర్లోపల్లి విద్యాశాఖాధికారులు బూదాల డేవిడ్, ఉడుముల నారాయణరెడ్డి,ఆర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఘనంగా రసూల్ పుట్టినరోజు వేడుకలు

**పొదిలి, పెన్ పవర్, అక్టోబర్ 6**

పొదిలిలో జిల్లా తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగపు అధ్యక్షులు షేక్. రసూల్ మహమ్మద్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నాడు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో వేడుకలను ఎంతో అటాహసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అలాగే పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటున్న రసూల్ ను శాలువా కప్పి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వరికుంట్ల అనిల్ తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్ . శ్రీను, టిడిపి ఐకాన్ స్టార్ వరికుంట్ల నిరంజన్ తోపాటు తెలుగుదేశం నాయకులు టి వెంకటరావు, షేక్ గౌస్ బాషా, సుబ్బయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల్లో చవిటిపాలెం జడ్పీహెచ్ఎస్‌కు ప్రథమ స్థానం

## ప్రకాశం జిల్లా స్థాయిలో గుర్తింపు






**సంతమాగులూరు, పెన్ పవర్, అక్టోబర్ 6**

స్వచ్ఛ ఆంధ్ర--2026 అవార్డుల్లో ప్రకాశం జిల్లా స్థాయిలో సంతమాగులూరు మండలం చవిటిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానానికి ఎంపికైంది. ఒంగోలులోని ఎన్టీఆర్ కళాపరిషత్‌లో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో ఈ పాఠశాలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమానికి మంత్రి బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే జనార్ధన్ హాజరయ్యారు. పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల్లో స్వచ్ఛతపై అవగాహన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యతనిస్తూ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద పాఠశాలల పనితీరును పరిశీలించినట్లు తెలిపారు.

చవిటిపాలెం జడ్పీహెచ్ఎస్‌లో పారిశుద్ధ్య నిర్వహణతో పాటు విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. పాఠశాల స్థాయిలో పరిశుభ్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించడంతో పాటు వాటిని కుటుంబాలు, గ్రామ సమాజానికి విస్తరించే అవకాశం ఉంటుందని విద్యాశాఖ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డేవిడ్, వ్యాయామ ఉపాధ్యాయుడు పేరం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు గోవిందరాజు, కోటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ప్రకాశం జిల్లా స్థాయిలో పాఠశాలకు ప్రథమ స్థానం లభించడంపై చవిటిపాలెం గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ఈ గుర్తింపు పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ, విద్యార్థుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందని వారు తెలిపారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ

**డిగ్రీ ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తుల సమర్పణ**

**గడువు అక్టోబర్ 13 వరకు పొడిగింపు**

**- ఓపెన్ వర్సిటీ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ -సి ఎస్ ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు వెల్లడి**

**ఒంగోలు కల్చరల్, పెన్ పవర్ అక్టోబర్ 06**

ఆంధ్రప్రదేశ్ లో నూతనంగా ఏర్పాటైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నిర్వహించే డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్ లైన్ దరఖాస్తుల సమర్పణ గడువును అక్టోబర్ 13 వరకు పొడిగించినట్లు ఓపెన్ వర్సిటీ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ ఽ సి ఎస్ ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాసరావు వెల్లడించారు. బి ఏ (హిస్టరీ పాలిటిక్స్ ఎకనామిక్స్ ), బి ఏ ( సోషియాలజీ పాలిటిక్స్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ), బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బిఎస్సీ (మ్యాథమెటిక్స్ ఫిజిక్స్ కెమిస్ట్రీ), బిఎస్సి (మ్యాథమెటిక్స్ ఫిజిక్స్ కంప్యూటర్ అప్లికేషన్స్) గ్రూపులతోపాటు నూతనంగా బిఎల్ఐఎస్ సి లైబ్రరీ సైన్స్ కోర్సులో కూడా ప్రవేశాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డిగ్రీలో ప్రవేశానికి అభ్యర్థులు పదవ తరగతితో పాటు ఇంటర్మీడియట్ లేదా పాలిటెక్నిక్ డిప్లమా లేదా రెండు సంవత్సరాల ఐటిఐ కోర్స్ లేదా ఏపీ ఓపెన్ స్కూల్ సొసైటీ నిర్వహించే ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాల కోర్సు ఏదైనా తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలని వివరించారు. డిగ్రీ పూర్తయిన అభ్యర్థులు ఒక సంవత్సరం కాల పరిమితి కలిగిన బి ఎల్ ఐ ఎస్ సి లైబ్రరీ సైన్స్ కోర్సులో చేరేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల సర్టిఫికెట్లతో పాటు కుల ధృవీకరణ పత్రం ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటో మొదలైన వాటితో ఒంగోలు సి ఎస్ ఆర్ శర్మ కళాశాల లోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్లో సంప్రదించి అడ్మిషన్ పొందవచ్చని సూచించారు. అభ్యర్థుల సౌకర్యార్థం శర్మ కళాశాల స్టడీ సెంటర్ లోనే ఆన్లైన్ రిజిస్ట్రేషన్ సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 7382 929613 లేదా 8897267776 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

**ఏపీఎం లక్ష్మీనారాయణ**



**సి.ఎస్.పురం,పెన్ పవర్ అక్టోబర్ 6**

మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఏపీఎం లక్ష్మీనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని సి.ఎస్.పురం మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం నేషనల్ ఎంటర్ప్రెన్యూర్ క్యాంపెయిన్ డే సందర్భంగా పొదుపు సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణా తరగతులలో జిల్లా నాన్ ఫార్మ్ ఏపిఎం బాలసుబ్రహ్మణ్యం పొదుపు గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళను గుర్తించి పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దే లక్ష్యంతో కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలకు ఉన్న ఆసక్తి, నైపుణ్యాలను గుర్తించి తగిన వ్యాపార రంగంలోకి తీసుకురావడంతోపాటు ఆయా యూనిట్లను గ్రౌండింగ్ చేసే విధానంపై అవగాహన కల్పించారు.సీడ్ క్యాపిటల్ ద్వారా లభించే ప్రయోజనాలు, వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆన్లైన్లో అప్లోడ్ చేసే విధానం, ఉద్యమ్ ఆధార్ నమోదు తదితర అంశాలపై పొదుపు సంఘాల సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిసి లు మస్తాన్ రెడ్డి, టి కాశయ్య, యం నారాయణమ్మ, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# సేవా సేతు కార్యక్రమానికి విశేష స్పందన



**ఒంగోలు క్రైమ్, పెన్ పవర్ అక్టోబర్ 06**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలీ యోజన పథకములో భాగముగా సేవా సేతు అను ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం రాంనగర్ మొదటి లైన్ నందు గల ఏపిసిపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యక్రమం విద్యుత్ భవన్ ప్రాంగణం నందు నిర్వహించారు. ముందుగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్టాల్ ను మాకినేని హరిబాబు ప్రారంభించారు. తొలి రోజు 11 మంది వినియోగదారులు అప్లికేషన్స్ రిజిస్టర్ చేసుకోవటం జరిగిందని ఈఈ మాకినేని హరిబాబు తెలిపారు. అందులో 9 మంది బ్యాంకు లోన్ కు వెళ్ళటం జరిగిందని, ఒంగోలు పట్టణ పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ 7.. 8 వ తేదీలలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్యే దామచర్ల ప్రజా దర్బార్

**ఇళ్ల స్థలాలు.. పింఛన్లు.. ఉపాధి**

**అవకాశాల కోసం పలువురు వినతులు**

**ఒంగోలు టౌన్, పెన్ పవర్ అక్టోబర్ 06**

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు టీడీపీ కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. వాటిలో ప్రధానంగా ఇళ్ల స్థలాలు ఇప్పించాలని, ఇళ్ల నిర్మాణాలకు రుణాలు మంజూరు చేయించాలని, సామాజిక భద్రత పింఛన్లు ఇప్పించాలని కోరారు. కొంతమంది సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి అవకాశాలకు పలువురు నిరుద్యోగులు దానచర్లను వేడుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే కొన్ని సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఫోనులో మాట్లాడారు. మరికొన్ని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.



# సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు సేవా సేతు కార్యక్రమం

**గిద్దలూరు, పెన్ పవర్ అక్టోబర్ 6**

గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలకు సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఏపీసీపీడీసీఎల్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6, 7, 8 తేదీలలో "సేవా సేతు" కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఇళ్ల పైకప్పులపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలు, విద్యుత్ బిల్లులపై దాని ప్రభావం, సౌర విద్యుత్ వినియోగ విధానం తదితర అంశాలపై ఈ కార్యక్రమంలో వినియోగదారులకు అవగాహన కల్పించబడుతుంది. ఈ కార్యక్రమంలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి ఉన్న వినియోగదారులు నేరుగా పాల్గొని రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ అనంతరం సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్నప్పుడు విద్యుత్ బిల్లులో కలిగే ప్రయోజనాలు, సబ్సిడీ వివరాలు తదితర అంశాలను డి.ఇ.ఇ శేషగిరిరావు వివరించారు. గిద్దలూరు సబ్ డివిజన్ తరఫున ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని గిద్దలూరు సెక్షన్ కార్యాలయంలో సేవా సేతు కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఇక్కడ ప్రత్యేకంగా కియోస్క్ ఏర్పాటు చేసి వినియోగదారులకు అవసరమైన సమాచారం అందించడంతో పాటు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించబడుతుంది. వినియోగదారులకు ఏవైనా సందేహాలు ఉంటే ఏపీసీపీడీసీఎల్ సిబ్బంది అక్కడే అందుబాటులో ఉండి వివరాలను తెలియజేస్తారు. అలాగే సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైన వెండర్లు కూడా కియోస్క్ వద్ద అందుబాటులో ఉంటారు. సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ఆసక్తి ఉన్న వినియోగదారులు తమకు అనుకూలంగా నేరుగా చెల్లింపులు చేసి ఏర్పాటు చేసుకోవచ్చు. అవసరమైతే బ్యాంకర్ల ద్వారా రుణ సదుపాయాన్ని కూడా పొందవచ్చు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ప్రతినిధులు కూడా అందుబాటులో ఉంటారు.



**సబ్సిడీ వివరాలు:** 1 కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు రూ.30,000 సబ్సిడీ,2 కిలోవాట్లకు -- రూ.60,000 సబ్సిడీ, 3 కిలోవాట్లు మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి -- రూ.78,000 వరకు సబ్సిడీ ఉంటుంది. కావున గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని గిద్దలూరు, కొమరోలు, రాచర్ల మండలాల ప్రజలు ఈ సౌర విద్యుత్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీసీపీడీసీఎల్ డి.ఇ.ఇ శేషగిరిరావు కోరారు.

# సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- ఆకాంక్షించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

**- ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఆలయాలలో వరుణ యాగాలు వరుణ జపాలు నిర్వహణ**





**ఒంగోలు టౌన్, పెన్ పవర్ అక్టోబర్ 06**

వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఆకాంక్షించారు. ఎల్ ని నో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని శివాలయం, విష్ణులయాలలో ఘటాభిషేకం వరుణ యాగం నిర్వహించాలన్న సంకల్పంతో ఒంగోలు కేశవస్వామి పేట లోని ప్రసన్న చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో వరుణ యాగాన్ని, వరుణజపాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భగవంతుని దివ్యమైన ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురవాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గద్దె అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని ప్రముఖమైన దేవాలయాలలో ఘటాభిషేకం, వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. శాస్త్రోక్తంగా వేద పండితులు, అర్చక స్వాముల ఆధ్వర్యంలో వరుణ జపం, వరుణ యాగం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో రావెళ్ళ శివశంకర్, దేవాలయాల ఇన్స్పెక్టర్ చెన్నారెడ్డి వేణుగోపాలరావు, శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ తూము సుబ్బారావు, కొప్పురావూరి సురేష్, నగర పార్టీ అధ్యక్షుడు బందారు మదన్, శ్రీ కాళహస్తి దేవస్థానం డైరెక్టర్ కామరాజుగడ్డ కుసుమకుమారి, రావుల పద్మజ, ఆళ్ల వెంకటరత్నం, సుజాత, తూము రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపల్లి గ్రామంలో పల్లెనిద్ర చేసిన గిద్దలూరు రూరల్ సీఐ రామకోటయ్య కొమరోలు ఎస్సై నాగేంద్రరావు

**ప్రజలకు సైబర్ నేరాలు, మహిళా బాలికలపై వేధింపులు దొంగతనాలు రోడ్డు ప్రమాదాలు తదితర వాటిపై అవగాహన కల్పించిన సిఐ రామకోటయ్య**




**కొమరోలు పెన్ పవర్ అక్టోబర్ 6**

మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి గిద్దలూరు రూరల్ సీఐ జే రామకోటయ్య, కొమరోలు ఎస్సై కోట నాగేంద్రరావు తమ సిబ్బందితో కలిసి కొమరోలు మండలం చింతలపల్లి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా సిఐ రామకోటయ్య ఆ గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ కు,వారు పంపే వాట్సాప్ మెసేజ్ లకు స్పందించవద్దని తెలిపారు. బాలికలు,మహిళలపై వేధింపులు చట్టరీత్యా నేరమని అలాంటి వారి పాల్పడే వారికి కఠిన శిక్షలు పడే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. అపరిచిత వ్యక్తుల సంచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారి కదలికలను గమనిస్తూ సమాచారాన్ని తమకు తెలియజేయాలని ప్రజలను కోరారు. రోడ్డు ప్రమాదాల పట్ల మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని ఆయన తెలిపారు. నాటు సారా తయారీ,విక్రయాలు ,మట్కా, పేకాట తదితర జూదాలకు పాల్పడవద్దని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుపడితే జరిమానా,జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు.చిన్న చిన్న సమస్యలకు గొడవలు పడి పోలీస్ స్టేషన్లు, కోర్టుల వరకు వెళ్లవద్దని, గ్రామ పెద్దల సమక్షంలో సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రశాంత వాతావరణంలో జీవించాలని ఆయన ప్రజలను కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు, ప్రజల హక్కుల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని అందువల్ల పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఆ కార్యక్రమంలో కొమరోలు ఎస్సై నాగేంద్రరావు, చింతలపల్లి గ్రామ పెద్దలు, ప్రజలు, కొమరోలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే తల్లీబిడ్డల ఆరోగ్యం




**కొనకనమిట్ల పెన్ పవర్ అక్టోబర్ 6**

తల్లీబిడ్డల ఆరోగ్యానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని,పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రతి కుటుంబం సమతుల్య ఆహారంపై దృష్టి సారించాలని సీడీపీఓ సుధా మారుతి సూచించారు.మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు,చిన్నారుల తల్లులకు తక్కువ ఖర్చుతో లభించే ఆహార పదార్థాలతోనే అధిక పోషక విలువలను పొందవచ్చని,అందుకు అనుగుణంగా సమతుల్య ఆహారం తీసుకోవాలని అన్నారు.ముఖ్యంగా గర్భిణులు,బాలింతలు ప్రతిరోజూ తాజా ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలతో కూడిన పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు.గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు ఎదుగుదలపై కూడా ఆహారం ప్రభావం చూపుతుందని,పోషకాహార లోపం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అలాగే చిన్నారులకు వయసుకు అనుగుణంగా పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత,వ్యక్తిగత ఆరోగ్యం,చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, అంగన్వాడీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే అంగన్వాడీలకు వెలుగు

**అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నాం**

**- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్ అక్టోబర్ 06**

కూటమి ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. మంగళవారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కొండపి ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ప్లేట్లు, గ్లాసులు, సిబ్బందికి యూనిఫామ్ మంత్రి పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీలుగా పదోన్నతులు పొందిన ముగ్గురు ఆయాలను పదోన్నతి ఉత్తర్వులు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాలలో మహిళలు, పిల్లలకు పూర్తిస్థాయిలో పౌష్టికాహారం అందించడంతో పాటు వాటికి స్వంత భవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో అంగన్వాడీ సెంటర్లు అత్యంత దయనీయ స్థితిలో ఉండేవి..సకాలంలో టీచర్లకు జీతాలు చెల్లించే వారు కాదు.. టీచర్లు నానా ఇబ్బందులు పడేవారన్నారు. నేడు క్రమంగా ప్రతీనెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లిస్తున్నామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం రెండు సార్లు జీతాలు పెంచిందని గుర్తుచేశారు. మినీ అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చింది కూటమి ప్రభుత్వమని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీ సెంటర్లలో టెలివిజన్, ఆర్వో వాటర్, ఆట వస్తువులు, చార్టులు ఇండక్షన్ స్టవ్, నాణ్యమైన వంట పాత్రలు ఇలా అన్ని వసతులు కల్పించినట్టు చెప్పారు. అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందుతున్నాయని మంత్రి వివరించారు.



# శ్రేయస్ సూపర్ సెంచరీ.. విండీస్‌పై భారత్ ఘన విజయం

- కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 43 బంతుల్లో 102 పరుగులతో అజేయ శతకం
- 172 పరుగుల లక్ష్యాన్ని 14.4 ఓవర్లలోనే ఛేదించిన టీమిండియా
- ఇషాన్ కిషన్‌తో కలిసి అయ్యర్ 137 పరుగుల అజేయ భాగస్వామ్యం
- ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లిన భారత్




వెస్టిండీస్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ విధ్వంసకర సెంచరీతో కదం తొక్కాడు. బౌలింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై, అయ్యర్ ఆడిన సుడిగాలి ఇన్నింగ్స్ ముందు వెస్టిండీస్ బౌలర్లు తేలిపోయారు. కేవలం 43 బంతుల్లోనే 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 102 పరుగులు చేసి అజేయంగా నిలిచిన అయ్యర్.. టీమిండియాకు అద్భుత విజయాన్ని అందించాడు. అతని బ్యాటింగ్ ధాటికి 172 పరుగుల లక్ష్యం చాలా చిన్నదిగా కనిపించింది. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది.లక్నోలోని ఏకానా స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 19.1 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటైంది. విండీస్ బ్యాటర్లలో షాయ్ హోప్ (52), షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ (56) అర్ధ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో నమన్ ధిర్ 3 వికెట్లతో సత్తా చాటగా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం 172 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (21), సంజూ శాంసన్ (11) తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో 35 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

ఈ క్లిష్ట దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్.. ఆట స్వరూపాన్నే మార్చేశాడు. వచ్చినప్పటి నుంచే బౌండరీలతో విరుచుకుపడ్డాడు. అతనికి ఇషాన్ కిషన్ (37 నాటౌట్) చక్కటి సహకారం అందించాడు. ఒకవైపు అయ్యర్ బౌండరీల వర్షం కురిపిస్తుండగా, మరో ఎండ్‌లో ఇషాన్ కిషన్ సంయమనంతో ఆడి వికెట్ పడకుండా జాగ్రత్తపడ్డాడు. వీరిద్దరూ కలిసి మూడో వికెట్‌కు కేవలం 67 బంతుల్లోనే 137 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అయ్యర్ తన కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను పూర్తిగా ఏకపక్షంగా మార్చేశాడు. ఫలితంగా భారత్ 14.4 ఓవర్లలోనే 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి ఘన విజయం సాధించింది. తమ ఇన్నింగ్స్ లో మరో 20 పరుగులు చేసుంటే బాగుండేదని విండీస్ భావించినప్పటికీ, అయ్యర్ బ్యాటింగ్ తీరు చూశాక మరో 60 పరుగులు చేసినా కరీబియన్లు గెలవలేరని స్పష్టమైంది.ఇక ఇరుజట్ల మధ్య రెండో టీ20 మ్యాచ్ ఈ నెల 9న రాంచీలో జరగనుంది.

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు భారీ షాక్.. సగం ధరకే ప్రసార హక్కుల విక్రయం!




పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ)కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. తమ దేశంలో జరిగే 25 అంతర్జాతీయ మ్యాచ్‌ల ప్రసార హక్కులను నిర్ణయించిన ధర కంటే దాదాపు సగం ధరకే విక్రయించాల్సి వచ్చింది. ప్రసార హక్కుల కోసం ప్రభుత్వ టెలివిజన్ సంస్థ 'పాకిస్థాన్ టెలివిజన్ కార్పొరేషన్' (పీటీవీ) మాత్రమే బిడ్ దాఖలు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.పీసీబీ ఇటీవల ప్రసార హక్కుల కోసం టెండర్ జారీ చేసింది. దీనికి రూ.600 మిలియన్లను (పాకిస్థానీ రూపాయలు) రిజర్వ్ ధరగా నిర్ణయించింది. గతంలో మాదిరిగా పలు సంస్థలు కలిసి కన్సార్టియంగా బిడ్ వేసే అవకాశం ఈసారి ఇవ్వలేదు. దీంతో పోటీ తగ్గిపోయింది. చివరకు పీటీవీ రూ.350 మిలియన్లకు బిడ్ వేసి హక్కులను దక్కించుకుంది. అంటే బోర్డు నిర్ణయించిన ధరతో పోలిస్తే దాదాపు రూ.250 మిలియన్లు తక్కువకే హక్కులు విక్రయించాల్సి వచ్చింది.కొత్త ఒప్పందంలో మొత్తం 25 హోమ్ మ్యాచ్‌లు ఉన్నాయి. ఇందులో ఐదు టెస్టులు, 14 వన్డేలు, ఆరు టీ20లు ఉన్నాయి. ఈ నెలలో పాకిస్థాన్.. శ్రీలంకతో మూడు టీ20లు ఆడనుంది. ఆ తర్వాత ఇంగ్లాండ్‌తో కలిసి ఏడు మ్యాచ్‌ల ట్రై సిరీస్ జరగనుంది. వచ్చే నెలలో శ్రీలంకతో రెండు టెస్టులు కూడా ఉన్నాయి.

పాకిస్థాన్ జాతీయ జట్టు ఇటీవలి ప్రదర్శన అంతంతమాత్రంగానే ఉండటం వల్ల స్పాన్సర్లు, ప్రకటనదారులు క్రికెట్‌పై పెద్దగా ఆసక్తి చూపడం లేదని పీసీబీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు గతంలో కన్సార్టియంగా ప్రసార హక్కులు తీసుకున్న కనీసం మూడు సంస్థలు పీసీబీకి ఇంకా బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీంతో ఈసారి బిడ్ వేసేందుకు ఆసక్తి చూపిన సంస్థల సంఖ్య భారీగా తగ్గిపోయింది.బకాయిలు ఉన్న సంస్థలను బిడ్డింగ్ నుంచి పీసీబీ నిషేధించలేదు. అయినా అవి స్వచ్ఛందంగా పోటీకి దూరంగా ఉన్నాయని సమాచారం. గతంలో పాకిస్థాన్ క్రికెట్ ప్రసార హక్కుల్లో ఎక్కువ భాగం దక్కించుకున్న ఓ సంస్థ కూడా ఈసారి ఆసక్తి చూపలేదు.ఇక 2027 జనవరిలో ఐర్లాండ్‌తో మూడు టీ20లతో పాటు ఐర్లాండ్, జింబాబ్వే పాల్గొనే ఏడు మ్యాచ్‌ల ట్రై సిరీస్ కూడా ఈ ప్రసార ఒప్పందంలో ఉంది. అయితే అంతర్గత బోర్డు సమస్యల కారణంగా పాకిస్థాన్ పర్యటనకు జింబాబ్వే వచ్చే పరిస్థితిలో లేదని ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది.

ఇటీవల పాకిస్థాన్ సూపర్ లీగ్ 11వ సీజన్ సమయంలోనూ పీసీబీకి ప్రసార హక్కుల విషయంలో ఆశించిన స్పందన రాలేదు. గత సీజన్ హక్కులు దక్కించుకున్న ఓ ప్రసార సంస్థ ఇప్పటికీ బోర్డుకు బకాయి పడినట్లు సమాచారం. దీంతో పాకిస్థాన్ క్రికెట్ ఆర్థిక పరిస్థితిపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## 'ప్లేయర్స్ కెప్టెన్.. వ్యూహాల్లో చాలా షార్ప్'.. శ్రేయస్‌పై లక్ష్మణ్ ప్రశంసలు




ఆసియా క్రీడల్లో భారత జట్టుకు స్వర్ణం అందించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై హెడ్ కోచ్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రశంసలు కురిపించాడు. శ్రేయస్ ఆటగాళ్ల కెప్టెన్ అని కొనియాడాడు. ప్రతి ఆటగాడిని సౌకర్యంగా ఉంచుతూ, వారి నుంచి అత్యుత్తమ ప్రదర్శన రాబట్టే సామర్థ్యం ఉందని చెప్పాడు. కెప్టెన్‌గా అతడికి మంచి భవిష్యత్ ఉందని ఆశాభావం వ్యక్తం చేశాడు.జట్టు సమావేశాలకు ముందే శ్రేయస్ ప్రత్యర్థి బలాలు, బలహీనతలపై కసరత్తు చేస్తాడని లక్ష్మణ్ తెలిపాడు. ఫిట్‌నెస్‌కు కూడా ఎంతో ప్రాధాన్యం ఇస్తాడని చెప్పాడు. టీ20ల్లో ప్రత్యర్థి కంటే ఒకటి, రెండు అడుగులు ముందుండేలా వ్యూహాలు సిద్ధం చేసుకుంటాడని ప్రశంసించాడు.

జట్టులోని ప్రతి ఆటగాడి సామర్థ్యాన్ని శ్రేయస్ బాగా అర్థం చేసుకున్నాడని లక్ష్మణ్ అన్నాడు. పరిస్థితులకు తగ్గట్టు నిర్ణయాలు తీసుకోవడంలో అతడు చాలా చురుకుగా ఉంటాడని పేర్కొన్నాడు. బ్యాటింగ్, ఫీల్డింగ్‌లోనూ ముందుండి జట్టును నడిపిస్తాడని చెప్పాడు.

శ్రేయస్ నాయకత్వంలో భారత్ ఆసియా క్రీడల పురుషుల క్రికెట్‌లో స్వర్ణాన్ని నిలబెట్టుకుంది. ఫైనల్లో పాకిస్థాన్‌ను 19 పరుగుల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 211/6 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ 28 బంతుల్లో 61 పరుగులు చేశాడు. తిలక్ వర్మ 22 బంతుల్లో అజేయంగా 51 పరుగులు సాధించాడు.లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 192/6కే పరిమితమైంది. హసన్ నవాజ్ 51 బంతుల్లో 96 పరుగులతో పోరాడాడు. చివరి బంతికి శివమ్ దూబే అతడిని ఔట్ చేయడంతో భారత్ స్వర్ణం ఖాయం చేసుకుంది.జపాన్‌లో ప్రతికూల వాతావరణం, ప్రయాణ సమస్యలు, సాధనకు తక్కువ సమయం ఉన్నా ఆటగాళ్లు అద్భుతంగా సర్దుకుపోయారని లక్ష్మణ్ చెప్పాడు. కఠిన పరిస్థితుల్లోనూ సానుకూల దృక్పథంతో ఆడటం తనను ఆకట్టుకుందని తెలిపాడు. భారత క్రికెట్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవ లేదని పేర్కొన్నాడు.

# వెండితెర ప్రేమికులుగా రియల్ కపుల్స్







నిజజీవిత జంటలు వెండితెరపై అలరించడం ఎప్పుడూ ఒక ప్రత్యేక ఆకర్షణే. నిజ జీవితంలో ప్రేమించుకుని లేదా వివాహం చేసుకుని.. ఆ తర్వాత ఆన్-స్క్రీన్‌లోనూ జంటగా కనిపించి ప్రేక్షకులను అలరించిన జోడీల ట్రెండ్ ఇప్పుడు మరింత ఊపందుకుంటోంది. టాలీవుడ్ క్రేజీ కపుల్ విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకమైన -రణబాలి- చిత్రంలో జంటగా నటిస్తూ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతున్నారు. అలాగే బాలీవుడ్‌లో కొత్తగా పెళ్లయిన సోనాక్షి సిన్హా- జహీర్ ఇక్బాల్ జంటగా నటిస్తున్న -తు హై మేరి కిరణ్- సినిమా ట్రైలర్ అక్టోబర్ 6న విడుదల కానుండటంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు స్టార్ కపుల్స్ రణ్‌బీర్ కపూర్ - ఆలియా భట్ కూడా సంజయ్ లీలా భన్సాలీ తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం -లవ్ అండ్ వార్- తో వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారు.ఈ కోవలోనే మరికొన్ని రియల్ లైఫ్ జోడీల ఆన్-స్క్రీన్ ప్రయాణం కూడా చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే -షేర్షా- చిత్రంతో అందరినీ అలరించిన సిద్ధార్థ్ మల్హోత్రా- కియారా అద్వానీ జంట మరో కొత్త సినిమా కోసం సన్నాహాలు చేస్తున్నారనే వార్తలు ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతున్నాయి. అలాగే గతంలో -మహాసముద్రం- చిత్రంలో కలిసి నటించిన సిద్ధార్థ్ - అదితి రావ్ హైదరీల జోడీ కూడా రియల్ లైఫ్‌లో ఒక్కటైన తర్వాత మరో కొత్త ప్రాజెక్ట్‌లో కలిసి నటిస్తారనే ఆసక్తి అభిమానుల్లో ఉంది. ఇలా నిజ జీవితంలో జంటగా ఉన్న నటీనటులు వెండితెరపై కూడా తమ కెమిస్ట్రీని రిపీట్ చేస్తుండటం సినిమాపై అదనపు క్రేజ్‌ను తెచ్చిపెడుతోంది.ఇక టాలీవుడ్ విషయానికి వస్తే.. ఇటీవల వివాహబంధంతో ఒక్కటైన నాగచైతన్య - శోభిత ధూళిపాల జోడీని వెండితెరపై ఎప్పుడెప్పుడు చూస్తామా? అని అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ రియల్ లైఫ్ జోడీని ఒకే ఫ్రేమ్‌లో చూడాలంటే ఏ దర్శకుడు సాహసం చేస్తారనే చర్చ టాలీవుడ్‌లో జోరుగా సాగుతోంది. త్వరలో అప్‌కమింగ్ ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉన్న దర్శకుడు చందు మొండేటి లాంటి టాలెంటెడ్ డైరెక్టర్లు వీరిద్దరితో ఎలాంటి కథతో సినిమా తెస్తారనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. మొత్తానికి రీసెంట్ టైమ్స్‌లో రియల్ జోడీల ఆన్-స్క్రీన్ రొమాన్స్ ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని పంచుతోంది.కాస్త సీనియర్లలో అక్కినేని నాగార్జున, అమల జంట విషయానికి వస్తే.. వీరు పెళ్లికి ముందే పలు చిత్రాల్లో జంటగా నటించి ప్రేక్షకులను ఎంతగానో అలరించారు. -కిరాయి దాదాలు-,-శివ-,-ప్రేమ యుద్ధం-, -అగ్ని పుత్రుడు- వంటి విజయవంతమైన చిత్రాల్లో వీరు కలిసి నటించారు. ఆ తర్వాత పరస్పరం ఇష్టపడి పెద్దల అంగీకారంతో 1992లో వివాహం చేసుకున్నారు. అయితే విశేషం ఏమిటంటే.. పెళ్లి అయిన తర్వాత అమల పూర్తి సమయం నటనకు దూరంగా ఉంటూ కేవలం వ్యక్తిగత జీవితం -జంతు సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టారు. అందువల్ల వీరు పెళ్లి తర్వాత ఏ సినిమాలోనూ కలిసి నటించలేదు.ఇక పలు చలనచిత్ర పరిశ్రమలలో (బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్) నిజ జీవితంలో ప్రేమించి పెళ్లి చేసుకున్న నటీనటులు ఆన్-స్క్రీన్‌లోనూ జంటగా అలరించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. బాలీవుడ్‌లో రిషి కపూర్ - నీతూ కపూర్, అభిషేక్ బచ్చన్ - ఐశ్వర్య రాయ్, అజయ్ దేవగణ్ - కాజోల్, అలాగే ఇటీవలి కాలంలో దీపికా పదుకొణె - రణ్‌వీర్ సింగ్ వంటి జంటలు తమ నిజ జీవిత బంధానికి ముందో లేదా ఆ తర్వాతో సినిమాల్లో జంటగా నటించి మెప్పించారు. అలాగే టాలీవుడ్‌లో మహేష్ బాబు - నమ్రత (పెళ్లికి ముందు -వంశీ- చిత్రంలో), కోలీవుడ్‌లో సూర్య - జ్యోతిక (కాకా కాక, చంద్రముఖి తదితర చిత్రాలు), అజిత్ - శాలిని (అమరకలం), మాలీవుడ్‌లో బిజు మీనన్ - సంయుక్త వర్మ వంటి ఎంతోమంది రియల్ కపుల్స్ వెండితెరపై కూడా ప్రేమికులుగా- భార్యాభర్తలుగా నటించి తమ అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకులను అలరించారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2230, editorpenpower@gmail.com